30 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 150 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



**తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించి హరీష్ రావు ని పరామర్శించిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:** మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించగా బుధవారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి హరీష్ రావు ని పరామర్శించిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి





**న్యూఢిల్లీ,అక్టోబర్29( వెలుతురు):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు

## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం



**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి



## రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- పట్టణ ప్రాంతాల్లో నిబంధనలు సడలింపు
- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక






**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

- కేబినెట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం





### రహదారి నిర్మాణాల వద్ద

## క్యూఆర్ కోడ్

పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన

నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్29( వెలుతురు):** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి

ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు



**పాట్నా,అక్టోబర్29( వెలుతురు):** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్దరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్దంగా ఉంచాలి
- కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



**అమరావతి,అక్టోబర్29( వెలుతురు):** మొంథా తుపాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో

### యుద్ధ ప్రాతిపదికన

## పునరుద్ధరణ చర్యలు

- ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి
- కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,అక్టోబర్29( వెలుతురు):** మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే

## పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

- రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం



**కొనసీమ,అక్టోబర్29( వెలుతురు):** మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు.

పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నాలుగు లక్షల పైగా ఇండ్లు మంజూరు చేశామని ఇందులో 3 లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్ డివిజన్ లోని కార్మికనగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో దాదాపు 300 మంది టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెహ్మత్ నగర్ డివిజన్ కు కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా నియమితులైన రెండవ రోజునే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓవైపు వర్షం పడుతున్నా ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ప్రయోజనం కలిగేలా ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలను సడలించామని తెలిపారు, గత పదేళ్లుగా పేదల కోసం ఒక్క చిన్న ఇల్లు కూడా కట్టని కేసీఆర్ కమీషన్లపై ఆశతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలూ కష్టపడుతున్నారని అన్నారు. గతంలో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ నేత జనార్ధనరెడ్డి పేదల కోసం కృషి చేశారని గుర్తుచేశారు. జిహెచ్ఎంసీ, హెచ్ ఎం డి ఎ పరిధిలోని అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చి ఇండ్లు కట్టిస్తామని ప్రకటించారు. అంతేగాక గత ప్రభుత్వ హయాం నుంచి అసంపూర్తిగా ఉండిపోయిన రెండు పడక గదుల ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 300 మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న చేపల కృష్ణ, ఆనందరావు, ఫిలిం ఫెడరేషన్ నాయకుడు బసాడ కృష్ణ, లక్ష్మి తదితరులకు కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రిగారు స్వాగతించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి నృత్యాలు, బాణాసంచాతో మంత్రి పొంగులేటికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కౌన్సిలర్ సిఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు



ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

**పట్నా,అక్టోబర్29( వెలుతురు):**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛత్ పూజ సందర్భంగా దిల్లీలోని యుమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారని దుయ్యబట్టింది.

## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు

తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్‌-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

# విలక్షణమైన పార్టీ భారతీయ రాజకీయ నాయకత్వాన్ని పునర్నిర్వచించిన భాజపా



**శ్రీ హర్దీప్ సింగ్ పురి**

(రచయిత కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి)

*స్వతంత్ర భారతదేశ చరిత్రలో చాలావరకు వారసత్వం చట్టబద్ధమైనదన్న అపోహతో రాజకీయాలు నడిచాయి. పరిపాలించేందుకే పుట్టామన్న భావనలో ఒక కుటుంబం, ఒకే పార్టీ ఉండేది. కాలక్రమేణా ఈ మనస్తత్వం దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను బలహీన పరిచి.. కొన్ని తరాలు రాజకీయ అధికారాన్ని జన్మహక్కుగా పరిగణించేలా చేసింది. ఈ ధోరణికి ఇప్పుడు యోగ్యత, జవాబుదారీతనం, పనితీరు అనే కొత్త రాజకీయ పంథా సవాలు విసురుతోంది.*

'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలో 'ఒక దేశం, కొన్ని కుటుంబాలు (వన్ నేషన్, ఏ ఫ్యూ పరివార్స్)' అనే శీర్షికతో ఇటీవల వచ్చిన కథనం భారత్‌లో వారసత్వ రాజకీయాల కొనసాగింపు గురించిన ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తింది. ఇది ప్రస్తావించిన అంశం వాస్తవమే అయినప్పటికీ వివరణ మాత్రం అసంపూర్ణంగా ఉంది. వారసత్వాలు భాజపాతో సహా అన్ని పార్టీలలో ఖచ్చితంగా ఉన్నాయి. భాజపాలో కుటుంబ నేపథ్యం స్వయంచాలక నాయకత్వంగా మారదు. ఇదే... పార్టీని భిన్నమైన దానిగా నిలబెడుతోంది. ఈ పార్టీలో అవకాశాన్ని సంపాదించుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ఒక వ్యక్తి ఎదుగుదల వారసత్వంపై కాకుండా.. పని, నిబద్ధత, ప్రజా విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. భాజపాలో ఇంటిపేరు ఒక అవకాశం అనే ద్వారాన్ని తెరవవచ్చు.. కానీ అలానే తెరిచి ఉంచేందుకు హామీ ఇవ్వదు.

ఈ వ్యత్యాసం పార్టీ మూలాలతో ముడిపడి ఉంది. రాజకీయ బంధుత్వం దానికదే సమస్య కాదు.. కుటుంబ నియంత్రణ అనేది సమస్య. నాయకత్వం అనేది ఒక కుటుంబ ఆస్తిగా మారినప్పుడు, అంతర్గత చర్చ స్థానంలో రక్త సంబంధం పట్ల విధేయత వచ్చినప్పుడు.. ప్రజాస్వామ్యం క్షీణిస్తుంది. వివిధ పార్టీల రాజకీయ పరిస్థితులు మధ్య తేడా స్పష్టంగా ఉంది. 2000 సంవత్సరం నుంచి భారతీయ జనతా పార్టీకి బంగారు లక్ష్మణ్, జానా కృష్ణమూర్తి, వెంకయ్య నాయుడు, ఎల్.కే. అద్వానీ, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, అమిత్ షా, జే.పీ. నడ్డా.. ఇలా ఎనిమిది మంది జాతీయ అధ్యక్షులయ్యారు. ప్రతి ఒక్కరూ వేర్వేరు ప్రాంతాలు, నేపథ్యాల నుంచి వచ్చారు. ప్రతి ఒక్కరూ కూడా సంస్థాగత పని ద్వారా ఎదిగారు. ఇదే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు అధ్యక్షులు మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు గాంధీలే. సోనియా గాంధీ 19 సంవత్సరాలు అధ్యక్ష పదవిలో ఉన్నారు. నేటికీ ఆ కుటుంబమే తుది నిర్ణయాలను తీసుకుంటోంది.

కీలకమైన ఈ వ్యత్యాసాలను పట్టించుకోకుండా 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' చేసిన విశ్లేషణ.. మౌలికంగా భిన్నమైన వాస్తవ రాజకీయ పరిస్థితులుగా చెప్పింది. అనుకోకుండా ఏర్పడిన బంధుత్వం, సంస్థాగత ఆధిపత్యానికి మధ్యనున్న తేడాను పరిగణించకుడా రాజకీయాల్లో బంధువులున్న శాసనసభ్యుల సంఖ్యను లెక్కలోకి తీసుకుంది. 2078 మంది భాజపా శాసనసభ్యులలో 84 మంది రాజకీయ కుటుంబాల నుంచి వచ్చారు. ఇది సుమారు నాలుగు శాతానికి సమానం. కాంగ్రెస్ పార్టీకి 857 మంది శాసనసభ్యులు ఉండగా.. వారిలో 73 మంది అంటే తొమ్మిది శాతం కుటుంబ వారసత్వంతో వచ్చారు. దామాషా ప్రకారం చూస్తే కాంగ్రెస్‌లో కుటుంబ వారసత్వ సాంద్రత (డైనాస్టిక్ డెన్సిటీ) రెండు రెట్లు అధికంగా ఉంది. పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ.. ఈ విశ్లేషణ మాత్రం కేవలం ఖచ్చితమైన గణాంకాలను ఉదహరించడం ద్వారా తప్పుడు సారూప్యతను ముందుకు తీసుకొచ్చింది.

అధికారం రాజకీయ కుటుంబాల్లో కేంద్రీకృతమవటం...కాంగ్రెస్ పార్టీకే పరిమితం కాలేదు. ఈ పరిస్థితి అనేక ప్రాంతీయ పార్టీల్లో కూడా కనిపిస్తోంది. సమాజ్‌వాదీ పార్టీ.. ములాయం సింగ్ యాదవ్ నుంచి అఖిలేష్ యాదవ్‌కు చేతుల్లోకి వచ్చింది. రాష్ట్రీయ జనతా దళ్.. యాదవ్ కుటుంబం నియంత్రణలోనే ఉంది. డీఎంకే పార్టీ ఎం. కరుణానిధి నుంచి ఎం.కే. స్టాలిన్‌కు.. ఇప్పుడు ఉదయనిధి స్టాలిన్‌కు వచ్చింది. మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ చుట్టూనే తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తిరుగుతోంది. జార?ండ్ ముక్తి మోర్చా పార్టీ ఇప్పటికీ సోరెన్ కుటుంబ నియంత్రణలోనే ఉంది. ఇవి బహుళ నాయకత్వానికి సంబంధించిన పార్టీలు కావు. ఇవి వారసత్వ ఆధిపత్యానికి సంబంధించిన పార్టీలు మాత్రమే. సంబంధిత కుటుంబం లేకపోతే పార్టీ కుప్పకూలిపోతుంది.

భాజపా ఎందుకు భిన్నంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలంటే.. పార్టీ సంస్థాగత రూపురేఖలను పరిశీలించాలి. భాజాపాలో వ్యవస్థ పలు స్థాయుల్లో ఉంటుంది. ఇది సహకార స్ఫూర్తితో కూడిన పార్టీ. ఒక లక్ష్యం ఆధారంగా పనిచేస్తుంది. ఇందులో కార్యకర్తలను ముందుగా గుర్తించటంతో పాటు వారు నిర్దిష్ట కార్యక్రమాల్లో శిక్షణ తీసుకుంటారు. బూత్, మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో బాధ్యతలను వారికి అప్పగించటం ద్వారా వారిని పరీక్షిస్తుంది. ప్రతి దశలో వారు కనబరిచే పనితీరే తదుపరి స్థాయి అవకాశాన్ని నిర్ణయిస్తుంది. ఎన్నికలు కేవలం గెలవటం కోసం జరిగే పోటీలు మాత్రమే కాదు. ప్రజలను సమీకరించి, వారిని ఓట్లు వేసేందుకు ఒప్పించి ఫలితాలను అందించే విషయంలో ఒక పార్టీ వ్యవస్థకు ఉన్న సామర్థ్యాన్ని పరీక్షించే ప్రక్రియ కూడా ఇది. ఈ సంస్థాగత నిర్మాణం ద్వారానే సేవ, క్రమశిక్షణ, కార్యసాధన మూలధనంగా ఉండే అభివృద్ధిపరమైన సంస్కృతి తయారవుతుంది.

నాయకత్వ పరంపర కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2014 నుంచి పార్టీ.. భారతదేశ సామాజిక చైతన్యాన్ని తెలియజేసే మొదటి తరం నాయకులకు ఉన్నతమైన స్థానాలను ఇచ్చింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మొట్టమొదటి గిరిజన ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పనిచేయటం ద్వారా రాజకీయ జీవితాన్ని మలచుకున్నారు. ఒడిశాకు చెందిన మోహన్ మాఝీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడానికంటే ముందు సంస్థాగత వ్యవహారాలు, శాసనసభలో అనేక సంవత్సరాలు అనుభవం పొందారు. హర్యానాకు చెందిన నాయబ్ సింగ్ సైనీ ఒక సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారు. రాజస్థాన్‌కు చెందిన భజన్ లాల్ శర్మ నియోజకవర్గ స్థాయి, పార్టీ బాధ్యతలలో సంవత్సరాల తరబడి పనిచేయటం ద్వారా ఎదిగారు. వీరిలో ఎవరూ కూడా రాజకీయ పదవులను వారసత్వంగా పొందలేదు. యోగ్యత ఆధారంగా పార్టీలో నాయకత్వాన్ని ఎలా సంపాదించుకోవాలన్న విషయాన్ని తెలియజేసే ఒక కేస్ స్టడీగా ప్రతి ఒక్కరూ ఉన్నారు.

భాజపాకు ఉన్న పార్లమెంటరీ, ప్రభుత్వపరమైన అనుభవం కూడా అవకాశాలు కల్పించటం, ఉన్నత పదవుల్లో ఎదగటానికి మధ్య తేడాను తెలియజేస్తోంది. చాలా మంది యువ నాయకులకు గుర్తింపు, బాధ్యత ఇస్తున్నప్పటికీ.. కార్యసాధన ఆధారంగానే వారు ఎదుగుతారు. ఫలితాలు, సంస్కరణలు, ప్రజా సంబంధాల ఆధారంగా మంత్రుల పనితీరును పార్టీ అంచనా వేస్తోంది. పార్టీ పదవులకు కాల పరిమితి ఉంటుంది. ఇవి పనితీరుతో ముడిపడి ఉంటాయి. ఈ వ్యవస్థ పొరపాట్లను, సొంత ఆశయాలను పూర్తిగా నివారించలేదు. మనుషులు నడిపే ఏ వ్యవస్థ కూడా ఇది చేయలేదు. కానీ ఇది వంశపారంపర్యం కంటే సామర్థ్యానికే ప్రాధాన్యత ఇచ్చే ప్రోత్సాహకాలను సృష్టిస్తుంది.

దీనికి విరుద్ధంగా, నాయకత్వం ముందే నిర్ణయించి ఉండటం వల్ల నూతనత్వం తీసుకొచ్చేందుకు వారసత్వ పార్టీలు కష్టపడతాయి. రాబోయే వారసున్ని రక్షించాల్సి ఉండటం వల్ల ప్రతిభావంతులను అణచివేస్తారు. కుటుంబ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికి భయపడటం వల్ల అంతర్గత చర్చ మొద్దుబారిపోతుంది. సంస్థాగత వ్యవస్థలు అధికార యంత్రాంగం, శాసనసభ్యుల కేంద్రంగా ఉండకుండా పైరవీకారుల చుట్టూ తిరుగుతాయి. ఫలితంగా కేవలం రాజకీయ స్తబ్దతే కాకుండా ప్రజా విశ్వాసం కూడా సన్నగిల్లుతుంది. కష్టపడి సంపాదించిన నాయకత్వానికి, ఇతరులు బదిలీ చేసిన నాయకత్వానికి మధ్య ఉన్న తేడాను ఓటర్లు చివరికి గుర్తిస్తారు.

చరిత్రను గుర్తించడం చాలా ముఖ్యం. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో రాజకీయ వారసత్వాన్ని ఒక సాధారణ వ్యవహారంగా మార్చింది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ వరకు అనేక ప్రాంతీయ వారసత్వ పార్టీలు... కాంగ్రెస్ పార్టీ శాఖలే. ఇవన్నీ దాని వారసత్వ నిర్మాణాన్ని అనుకరించాయి. దశాబ్దాలుగా కొనసాగిన ఈ సంస్కృతి రాజకీయ పార్టీలను కుటుంబ సంస్థలుగా మార్చింది. ఇక్కడ సిద్ధాంతం అనేది విధేయతకు తలవంచగా.. నాయకత్వ అభివృద్ధి స్థానంలో వారసత్వ ప్రణాళిక వచ్చింది. ఆ నమూనా స్వల్పకాలికంగా ఎన్నికల విజయాలను అందించవచ్చు.. కానీ పటిష్టమైన సంస్థలు, సమర్థులైన నాయకులను ఎక్కువగా తయారు చేయలేదు.

వారసత్వ వ్యక్తులు బీజేపీలో పూర్తిగా లేరా అని విమర్శకులు అప్పుడప్పుడు అడుగుతుంటారు. నిజాయితీగా చెప్పాలంటే.. ఉన్నారని చెప్పుకోవాలి. అన్ని పెద్ద ప్రజాస్వామ్య పార్టీల్లో కూడా ఉంటారు. అసలైన ప్రశ్న వేరే ఉంది. అది.. అలాంటి వ్యక్తులు కేవలం వారసత్వం కారణంగానే పదవులను అనుభవిస్తున్నారా? లేదా నిరంతర కృషి ద్వారా వ్యవస్థ, ఓటర్ల విశ్వాసాన్ని సంపాదించుకున్నారా?. కుటుంబ నేపథ్యం కేవలం ఒక వ్యక్తిగత విషయమే కానీ అది నాయకత్వానికి సరిపోయే అర్హత కాదు అని భాజపా చరిత్ర చెబుతోంది. నాయకత్వం విషయంలో నిచ్చెన అందరికీ ఒకే విధంగా ఉంటుంది. అది కార్యకర్త నుంచి నాయకుడు, నాయకుడి నుంచి ప్రతినిధి, ప్రతినిధి నుండి మంత్రిగా ఎదగడం. ఇందులో ప్రతి ఒక్కటీ పనితీరు ద్వారానే లభిస్తుంది. ఈ వ్యత్యాసమే సామాజిక, భౌగోళిక పరిధిని పెంచుకునే భాజపా సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. యోగ్యత ఆధారిత పార్టీలో కుటుంబానికి దగ్గరగా ఉండాల్సిన అవసరం లేకుండా సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశాలను కల్పిస్తుంది. అందుకే కొత్త ప్రజా సమాజాలను, ప్రాంతాలకు ఇది విస్తరించగలదు. ఇది స్థానిక ప్రతిభను గుర్తించి, వారికి బాధ్యత అప్పగించి, ఫలితాలను బట్టి వారికి తగిన స్థానాన్ని ఇస్తుంది. ఈ విధంగానే ఒక పార్టీ క్షేత్ర స్థాయిలో పట్టును కొనసాగిస్తూనే జాతీయ స్థాయికి ఎదుగుతుంది. కేవలం వారసత్వమే కాకుండా కార్యసాధన విషయంలో దృష్టి సారించే నాయకుల ద్వారా ఒక పార్టీ సిద్ధాంతాన్ని పరిపాలనగా ఎలా మారుస్తుందో కూడా ఇది తెలియజేస్తుంది.

ఈ వ్యత్యాసాన్ని ఓటర్లు గుర్తించారు. ఓటర్లు ఇంటిపేర్లకు ప్రభావితం కారు. వాళ్లు నాయకులను వారసత్వంతో కాకుండా కార్యసాధన ద్వారానే బేరీజు వేస్తారు. ప్రజా సేవ ద్వారా సంపాదించిన పదవికి, వంశపారపర్యంగా హక్కురూపంలో వచ్చిన పదవికి మధ్య తేడాను వారు చెప్పగలరు. అందుకే వారసత్వ రాజకీయాలపై చర్చ కేవలం అంకెల ఆటగా మాత్రమే కాకుండా నాయకత్వ సంస్కృతి అనే మరింత లోతైన అంశం ఆధారంగా కొనసాగాలి. ఒక పార్టీ సేవ, సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుందా? లేక కుటుంబ పేరుకు దగ్గరగా ఉండేవారిని ముందుకు తీసుకెళ్తుందా? ఈ రెండింటిలో భాజపాకి ఉన్న ప్రత్యేకత సుస్పష్టం.

భారత్‌లోని రాజకీయ పార్టీల్లో కుటుంబాలు నడిపిస్తోన్న పార్టీలేవి అన్న ప్రశ్నను ఎక్స్‌ప్రెస్ కథనం సంధించింది. కుటుంబాలు నడిపించని పార్టీలేవి అనేది మరింత కీలకమైన ప్రశ్న. నాయకత్వాన్ని.. వారసత్వంగా పొందలేని, కేవలం కష్టపడి పనిచేయటం ద్వారా మాత్రమే సంపాదించుకునే అతికొద్ది పార్టీల్లో భాజాపా ఒకటి. రాజకీయాల్లో బంధువులు ఉన్న వారితో పాటు అనేక నేపథ్యాల నుంచి వచ్చే నాయకులు పార్టీలో కొనసాగుతున్నారు. కానీ రాజకీయ ఎదుగుదలకు నియమాలు అందరికీ ఒకేలా ఉంటాయి. అవే – కష్టపడి పనిచేయటం, నమ్మకాన్ని పెంచుకోవటం, ఫలితాలను అందించటం, ప్రజలను ఒప్పించటం. ప్రజాస్వామ్యంలో ఇంతకంటే వేరే సుస్థిర మార్గం లేదు.

భారతదేశ ప్రజాస్వామ్యం.. నిశ్శబ్ద పరివర్తనకు లోనవుతున్నది. కుటుంబ వారసత్వాని కంటే సామర్థ్యానికే ప్రజలు జై కొడుతున్నారు. నాయకత్వం మరింత జవాబుదారీగా మారుతున్నందున.. వ్యవస్థలన్నీ తిరిగి విశ్వాసాన్ని పొందుతున్నాయి. రాజకీయాలు వారసత్వంలా కాకుండా.. సేవలా కనిపించడం ప్రారంభమైంది. ఈ ప్రయాణం పూర్తి కాలేదు.. బహుశా ఎప్పటికీ పూర్తి కాదు. ప్రతి తరం దీనిని పునరుద్ధరించాలి. కానీ ప్రయాణించే దిశ మాత్రం స్పష్టంగా ఉంది. యోగ్యత ముఖ్యం. పనితీరు ముఖ్యం. ప్రజలే అత్యంత ముఖ్యం. పరిపూర్ణంగా ఉన్న పార్టీ భాజాపా అని మేం చెబుతున్నామని కాకుండా, భాజపా నిజంగా ఒక విలక్షణమైన పార్టీ... నాయకత్వం సంపాదించుకోవాల్సిందే అని గట్టిగా చెప్పే సంస్కృతిని తయారుచేయటం వల్ల ఇది భిన్నమైనది. ఇదే భాజపాకు ఉన్న ప్రత్యేకత. అధికారాన్ని బాధ్యతతో, ఆశయాన్ని సేవతో సమన్వయం చేస్తుంది కాబట్టి భారతదేశ ప్రజా జీవితంలో ఈ సంస్కృతిని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.

**- రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**

భారీ వర్షాల వల్ల జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాగల 24 గంటల్లో అదిలాబాద్ , నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల తెలంగాణ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలపై బుధవారం నాడు రెవెన్యూ విపత్తుల నిర్వహణ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పరిస్థితి గురించి మంత్రి గారు ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ సంబంధిత చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్తు, పంచాయతీ రాజ్, ఆర్%డ%బి తదితర విభాగాలతో రెవెన్యూ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని సూచించారు. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర పోలీసులతో పర్యవేక్షించాలని, స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పొంగులేటి సూచించారు

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు

**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):**

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

## క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల పరిష్కారం కోసం 3 నెలల ప్రచారం .. మీ డబ్బు, మీ హక్కు..

భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం "మీ డబ్బు, మీ హక్కు" అనే ట్యాగ్‌లైన్‌తో జాతీయ స్థాయి ప్రచారం ప్రారంభమైంది. గౌరవనీయ కేంద్ర ఆర్థిక మంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ఈ నెల 4న ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది 01.10.2025 నుంచి 31.12.2025 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుంది. పౌరులు క్లెయిమ్ చేయని వారి బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా ఆదాయాలు మొదలైన వాటిని క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించడమే ఈ ప్రచార లక్ష్యం. ఈ కార్యక్రమం జాతీయ ప్రాముఖ్యత కలిగినది. పౌరులు క్లెయిమ్ చేయని తమ ఆర్థిక ఆస్తులను న్యాయబద్ధంగా క్లెయిమ్ చేసుకునేలా చేయడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్‌సీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏలతో కలిసి బ్యాంకులు సంయుక్త శిబిరాలను నిర్వహిస్తాయి. ఈ ప్రచారాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఈ శిబిరాలను దశలవారీగా నిర్వహిస్తున్నారు. క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల వాస్తవ యజమానులు నేరుగా లేదా ఆన్‌లైన్ మార్గాల ద్వారా వారి సంబంధిత బ్యాంకు, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ హౌస్, స్టాక్ బ్రోకర్ శాఖను సంప్రదించి ఆదాయాన్ని క్లెయిమ్ చేసుకోవడం ద్వారా ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను గుర్తించడం కోసం వినియోగదారులు ఆర్‌బీఐ ఉద్గమ్ పోర్టల్ (https://udgam.rbi.org.in) నీ యాక్సెస్ చేయవచ్చు.




## భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషికి ఫలితం



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ప్రజల తరపున దీర్ఘకాలంగా ఉన్న అభ్యర్థనకు సానుకూల ఫలితంగా, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ-సికింద్రాబాద్ శతవాహన ఎక్స్‌ప్రెస్ (Train Nos. 12713/12714) రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ మంజూరు చేయబడింది. ఈ సౌకర్యం ప్రయోగాత్మకంగా అక్టోబర్ 30, 2025 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్, వాత్సవ కి చేసిన విజ్ఞప్తి ఫలితంగా సాధ్యమైంది. జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావున, ఈ అదనపు స్టాపేజ్‌తో స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలకు ప్రయాణ సౌకర్యం మరింతగా లభించనుంది. అంతేకాకుండా, హైదరాబాద్ – విజయవాడ రూట్‌లో ప్రాంతీయ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడనుంది. ఈ నిర్ణయం ప్రజల అవసరాలపై స్పందించే ప్రజానాయకుడిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిబద్ధతకు నిదర్శనం. భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న కృషి ప్రతి అంశంలోనూ స్పష్టంగా ప్రతిఫలిస్తోంది. దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి, ముఖ్యంగా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్, వాత్సవ భువనగిరి పార్లమెంట్ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాల దిశగా తీసుకున్న ప్రగతిశీల చర్యగా నిలిచిపోతుంది.




రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్

# సంపాదకీయం.. ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్ధరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

**- పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి**

**- ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు**



**విజయవాడ,అక్టోబర్29( వెలుతురు):**

మొంథా’ తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంఢంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మి చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

## తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

**- మొంథా పేరును సూచించిన థాయిలాండ్**

**అమరావతి,అక్టోబర్29( వెలుతురు):**

మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

## తీరప్రాంతాల్లో విపరీతమైన ఈదురుగాలులు

**- రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు**



**విశాఖపట్టణం,అక్టోబర్29( వెలుతురు):**

మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## మొంథా తుఫాన్ ప్రభావం

**- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం**

**- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది.,ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జర్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి,



ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఇద్దరు పిల్లలకు ఉరేసి తల్లి ఆత్మహత్య

**బెంగళూరు,అక్టోబర్29( వెలుతురు):**

కర్నాటకలోని కొప్పళ జిల్లాలో ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. కుకనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బెణకల్ గ్రామంలో లక్ష్మి భజంత్రి (30), పిల్లలు రమేశ్ (3), జానవి(2)లను హతమార్చి తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యలు కారణమై ఉంటాయని భావించారు. అయితే మృతురాలు లక్ష్మి తల్లి బసవ్వ ఆరోపణలతో కొత్త అంశం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తితో లక్ష్మికి వివాహేతరసంబంధం ఏర్పడిందని,అతడి ఒత్తిడిని తట్టుకోలేక కొన్ని నెలలకాలంగా ఇబ్బంది పడుతున్నట్టు ఆరోపించారు. భర్త పిల్లలను వదిలిపెట్టి వచ్చేయాలని, ఇద్దరం కలసి కాపురం చేద్దామని బీరప్ప వేధించాడని అదే మానసికంగా ఇబ్బంది కలిగి లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. తొలుత ఇద్దరి పిల్లలను ఉరి వేసి హతమార్చిన తర్వాత లక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ ఎల్ అరసిద్ధి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## ఏన్కూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన డిసిఎం

**ఖమ్మం,అక్టోబర్29( వెలుతురు):**

తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు -ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు. అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు. దీంతో డీసీఎం నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నీటిలో గల్లంతు అయ్యాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- నేడు ఇబ్రహీంపట్నంలో జరగబో యే రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తున్న ఆదిభట్ల సిఐ రవికుమార్



**వెలుతురు, తుక్కుగూడ అక్టోబర్ 29 :**
తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల గ్రామంలో బుధవారం ఆదిబట్ల పోలీసులు రక్తదాన శిబి రంపై స్థానిక ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడు తూ పోలీస్ అమరవీరుల దినోత్స వాన్ని పురస్కరించుకొని అమరవీ రుల వారోత్సావాల్లో భాగంగా ఈ నెల 30వ తేదీ అనగా రేపు ఉద యం ఇబ్రహీంపట్నంలో జరగబోయే రక్తదాన శిబిరం లో అధిక సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమన్ని విజయ వంతం చేయాలని కోరారు. మీ రక్త దానం వల్ల ఒక ప్రాణానికి పునాజె న్మ ఇచ్చిన వాళ్లు అవుతారని అన్నారు. రక్తదానం చేయడం వల్ల బహుళ లాభాలు ఉంటాయి. రక్త దానం చేయడం ద్వారా కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి, అది శరీరంలో కొత్త ఆరోగ్యదాయక రక్త కణాలను పెంచుతుంది. రక్తదానం హృదయ సంబంధమైన రుగ్మలకు మూలంగా ఉండే లాభాలు కలిగి ఉంది, అది రక్తపోటును తగ్గించడా నికి, ఛాతి నొప్పుల రిస్కను తగ్గించ డానికి సహకరిస్తుంది అని అన్నా రు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తీసుకోవాలసిన జాగ్రతల కురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు వెంకటేష్, సత్యనారాయణ, సైదులు రావిరాల గ్రామంలోని యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## మద్ది ప్రభాకర్ రెడ్డికి 'విద్యారత్న' అవార్డు ప్రదానం






**వెలుతురు, కల్వకుర్తి అక్టోబర్ 29:**
చారకొండ మండలం జేపల్లి గ్రామ నివాసి, మాడ్గుల మండలం, కొలుకులపల్లి పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మద్ది ప్రభాకర్ రెడ్డికి విద్యారత్న' అవార్డు వరించింది. చిక్కరా మదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త చిక్కారామదాస్ జయంతి సంద ర్భంగా వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్ర మం హైదరాబాదులోని శ్రీ త్యాగ రాయగానసభలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో సుప్రసిద్ధ ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న హాజరై ప్రభాకర్ రెడ్డిని విద్యారత్న అవార్డుతో సత్కరించి అభినంద నలు తెలిపారు. విద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న ప్రభాకర్ రెడ్డిని గుర్తించి అవార్డుతో సత్క రించడం సముచితంగా ఉందని కొనియాడారు. తన సేవలను గుర్తించి విద్యారత్న అవార్డు బహు కరించడం సంతోషంగా ఉందని, సంస్థ నిర్వాహకులకు ఈ సందర్భం గా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు. ప్రభాకర్ రెడ్డికి అవార్డు లభిం చడం పట్ల జేపల్లి గ్రామస్తులు, పాఠ శాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బింగి నరేందర్ గౌడ్, చి క్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిక్కా రవి కిరణ్, గౌరవ అధ్యక్షుడు చిక్కా దేవ దాసు, ప్రధాన కార్యదర్శి చిక్కా శంకర్, కోశాధికారి చిక్కా శ్రీనివాస్, చంద్రశేఖర్ ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నీటి పాలైన పంటలకు నష్టపరిహారం అందించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈమెయిల్ ద్వారా లేఖ రాసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలై అన్నదాతలు కన్నీటి పర్వతం అవుతున్నారని నీటి పాలైన పంటలకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసి ఈమెయిల్ ద్వారా పంపినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కోత దశకు వచ్చిన వరిచేలు నేల వారుతుండగా పత్తి తడిసి ముద్ధై రంగు కోల్పోతుందని ఆరుగాలం కష్టపడి రైతులు ఎన్నో వయా ప్రయాసాల కోర్చి పంట కోసం ఎదురుచూస్తున్నారని పంట చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడంతో రైతులుకు పెట్టిన పెట్టుబడులు కూడా వెళ్లడం లేదన్నారు కావున ప్రభుత్వం తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడంతోపాటు నీటి పాలైన వరి పంటలకు నష్టపరిహారం ఆద్దించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలి

- డైరెక్టర్ రమా నారాయణలో లెడ్ కాన్ఫరెన్స్



**బోడుప్పల్ వెలుతురు అక్టోబర్ 29:**
చదువుకుంటున్న విద్యార్థులందరిలోని ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేయాలని డైరెక్టర్ రమా అన్నారు. బోడుప్పల్ నారాయణ స్కూల్లో బుధవారం లెడ్ కాన్ఫరెన్స్ను నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొదించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డైరెక్టర్ రమా తెలిపారు. సైన్స్ పరీక్షలో మంచి మార్కులు సాధిస్తారని, దానికి ఈ పరీక్షలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పలు మోడల్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలపరమేశ్వర్, ఆర్ అండ్డీ హెడ్ మహేశ్వరి, కోడిర్డనేటర్ భవానీ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ సత్యవాణి అధ్యక్షతన జరుగగా, ఉపాధ్యయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల పై సమావేశం

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి
- మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి
- మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల వెలుతురు అక్టోబర్ 29:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల సమీక్ష సమావేశం జరిగింది నవంబర్ 5వతేదీనుండి ప్రారంభమయ్యే బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలో దేవాలయ శాఖ అధికారులు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి చర్చించడం జరిగింది అన్నారు జరిగింది అనంతరం బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల కోసం ఏర్పాటు చేసే పార్కింగ్ స్థలం వేలంపాట నిర్వహించడం జరిగింది,ఈ వేలంపాటలో ఆరుట్ల గ్రామానికి చెందిన గుడ్డిమల్ల గిరి ముదిరాజ్ పార్కింగ్ వేలం 2లక్షల 5వేల 850 రూపాయలకు వేలం పాట దక్కించుకున్నాడు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బుగ్గ రామలింగేశ్వర స్వామి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కబీర్దాస్ మందిరం గుట్టపైకి సిసిరోడ్డు వేయటం జరిగిందన్నారు దాతల సహకారంతో లడ్డు కౌంటర్ నిర్మాణం కూడా పూర్తి అయ్యింది అన్నారు బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం నుండి బుగ్గ తండ వరకు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు త్వరలో గెస్ట్ హౌస్, నిర్మాణం పనులు కూడా జరుగుతాయన్నారు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో రాబోయే రోజుల్లో బుగ్గరామలింగేశ్వర ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయిస్తాం అని అన్నారు బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నివిధాలుగా సౌకర్యాలు కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అన్నారు ఈకార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయం ఈవో శ్రీనివాస్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు ఆనంగళ్ల యాదయ్య వెదిరె రమణారెడ్డి మానిపాటి వెంకటేష్, ఎన్నుదుల సురేష్, దాసరమోని రమేష్, గ్రామస్తులు ప్రజాగళం దామెర భూపాల్, కావలి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బుట్టి కృష్ణ ముదిరాజ్, కొత్తపల్లి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు

# బీసీల హక్కుల పరిరక్షణ కోసం ముందుంటా

## సగర ప్రతిభా పురస్కారాల ఉత్సవంలో మంత్రి వాకిటి




**బషీర్ బాగ్ వెలుతురు 29 అక్టోబర్ :**
బీసీల హక్కుల పరిరక్షణ కోసం తాను ముందుంటానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనాదిగా అనగదొక్కబడిన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా చేయూతని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. చారిత్రక కట్టడాలలో శ్రమను ధార పోసిన సగరులు నిర్మాణరంగ కార్మికులుగా మిగిలిపోయారని, బ్రతుకులు బాగుపడాలంటే సగరులను బిసి–డి నుంచి ఏలోకి మార్చాల్సింది అనివార్యమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమగ్ర సర్వే నిర్వహించి సగరులను డీలో నుంచి ఏలోకి మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రయత్నిస్తానని అన్నారు. కోకాపేటలో గత ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల ఆత్మగౌరవ భవన స్థలాన్ని యాజమాన్యపు హక్కును కుల సంఘానికి కల్పిస్తూ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రివర్యులు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కులాల వారీగా కాకుండా బీసీలుగా అందరూ కలిసి ఉండి ఉద్యమం చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల శాతంలో ఎంతో తేడా ఉందని, తెలంగాణలో ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు జెండాలను, పార్టీలను పక్కకు పెట్టి ఒకే ఎజెండాతో ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సగరుల జీవనస్థితి గతులను దృష్టిలో పెట్టుకొని బి. సి డి గ్రూప్ నుండి ఏ గ్రూప్ కు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో జరిగే ఉద్యమానికి తమ వంతు సహాయ సహకారాలు అందచేస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన తరగతులకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, సగరులకు కోకాపేటలో ఇచ్చిన స్థలంలో సగర విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మాణం చేయాలని వారు సూచించారు. ఈ నిర్మాణానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని వారు స్పష్టం చేశారు. విద్యతోనే ఏదైనా సాధించగలం కాబట్టి చిన్నారులు విద్యలో ప్రతిభవంతులుగా రాణించడం, ఇందుకు తల్లిదండ్రులు సహకరించడం గొప్ప విషయమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మారుమూల గ్రామం నుండి హైదరాబాద్ వరకు, విద్యా రంగాల్లో మరియు ఇతర రంగాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో 90 శాతానికి పైగా మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన సుమారు 270 మంది విద్యార్థులకు సన్మానించి, ఆర్థిక ప్రోత్సాహం అందించి వారిని అభినందించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు ముత్యాల హరికిషన్ సగర, సత్యం సగర, మారుతి సగర, కుమారస్వామి సగర, ఆర్.బి.ఆంజనేయులు సగర, సతీష్ సగర, రవి సగర, స్రవంతి సగర, పల్లవి సగర, సురేష్ సగర, మహేందర్ సగర పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలి

**ముఖ్యమంత్రికి బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తి**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
మొంథా తుఫాను ప్రభావంతో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. 28,29 తేదీల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేసింది. నిన్న రాత్రి నుండి ఈ రోజంతా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ముందుగానే అతి భారీ వర్షాల నేపథ్యంలో స్కూళ్లు కాలేజీలకు సెలవులు ప్రకటించాల్సి ఉండే. కానీ అలాంటి నిర్ణయం ఏది తీసుకోకపోవడం వలన ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎడతెరిపిలేని వర్షాల వల్ల పాఠశాలలకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురైనారు. స్కూల్ ఆవరణలు వర్షం నీటితో నిండి ఉన్నాయి. కొన్ని పాఠశాలల భవనాలు కూడా శిథిలావస్థలో ఉన్నవి. గురువారం అనగా తేది 30 న కూడా భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. కాబట్టి గురువారం అనగా తేది 30 రోజున రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలనిటికీ సెలవు ప్రకటించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారులు కూడా రాష్ట్రంలోని భారీ వర్షాల పరిస్థితుల నేపథ్యంలో ఇట్టి విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి సెలవులు ప్రకటించేలా చూడగలరని కోరుచున్నాము. ముఖ్యమంత్రి కి ట్విట్టర్ ద్వారా మెయిల్ ద్వారా విజ్ఞాపన పత్రం పంపడం జరిగింది.

# హైదరాబాద్ (మసాబ్ ట్యాంక్) రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్‌కు కొత్త శోభ

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు డీఈవో చొరవతో పాఠశాలకు పెయింటింగ్ కార్యక్రమం ప్రారంభం**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
హైదరాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ మరియు ఆధ్వర్యంలో, నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణానికి కొత్త మెరుగులు అద్దేందుకు పెయింటింగ్ కార్యక్రమం బుధవారం రోజున ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి యునైటెడ్ వే (United Way), A&A కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్ (A&A Construction and Developer), మరియు వెల్స్ ఫార్గో (wells fargo) అనే ఎన్జీఓలు సహకారం అందించాయి. ఈ ముఖ్య కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్.ఎం.) సుచిత్ర మరియు ఎన్జీవో సభ్యులు మురళి కృష్ణ, యశ్వంత్, షేక్ అజార్ ప్రారంభించారు. మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ, "పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడం మరియు విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించడం అనేది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ మంచి పనిలో భాగమైన ఎన్జీఓల సేవలు అభినందనీయం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంబి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే విద్యాసాగర్ హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అందే శ్రీధర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ కంచుమర్ కాన్ఫడ్రేషన్ ఆఫ్ ఇండియా రవికుమార్ గారితో పాటు ఇతరులు, పాఠశాల సిబ్బంది మరియు 60 మంది ఎన్జీఓల వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ పెయింటింగ్ కార్యక్రమం ద్వారా పాఠశాల భవనం ఆధునిక రూపాన్ని సంతరించుకుని, బాలికలకు ఆదర్శవంతమైన మరియు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని అందిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూసీనదికి వరదపోటు

- ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల

**నల్లగొండ,అక్టోబర్29( వెలుతురు):**
నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు– రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి– బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.

## మున్నేరు వాగును పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం,అక్టోబర్29( వెలుతురు):**
జిల్లాలో కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని కలెక్టర్ అనుదీప్ బుధవారం పరిశీలించారు. మున్నేరులో వరద ప్రవాహం 15 అడుగులకు చేరడంతో పునరావాస కేంద్రాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధ,గురు వారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

## శ్రీశైలం రహదారిలో కోతకు గురైన రోడ్డు

**నాగర్ కర్నూల్,అక్టోబర్29( వెలుతురు):**
జిల్లా ఉప్పునుంతల మండలం లతిపూర్ సమీపంలో డిండి జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. దీంతో జాతీయ రహదారి కోతకు గురి కావడంతో బుధవారం సాయంత్రం నుంచి అధికారులు రాకపోకలను నిలిపేశారు. శ్రీశైలం నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన వాహనాలను అచ్చంపేట మండలంలోని హాజీపూర్ నుంచి వంగూరు మండలం చింతపల్లి కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. కోతకు గురైన జాతీయ రహదారిని నాగర్ కర్నూల్ ఎస్పీ పరిశీలించారు. దీనిపై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థకు అధికారులు సమాచారం అందించారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి.

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా బావండ్ల పెల్లి బాలరాజు ఎన్నిక.



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 29**
కల్లుగీత కార్మిక సంఘం నాల్గవ మహాసభలు చౌటుప్పల్ ఎమ్మెస్ రెడ్డి గార్డెన్ లో రాగీరీకృష్ణయ్య మద్దెలరాజయ్య ధూపటి వెంకటేష్ అధ్యక్ష వర్గంగా జరిగిన మహాసభలలో ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని వృత్తిని ఆధునికరించి నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రామన్నపేట మండలం రామన్నపేట పట్టణానికి చెందిన బావండ్ల పెల్లి బాలరాజును జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మిస్సింగ్ కేస్ నమోదు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 29**
సిరిపురం గ్రామానికి చెందినా శివరాత్రి, శిరీష భర్త అయిన శివరాత్రి తేజ S/o రాములు, వయస్సు: 29 సంవత్సరాలు కులం వడ్డెర కూలీ పని అను అతను తన భార్య అయిన పిర్యాది ని వేదింపులకు గురి చేయగా ఇట్టి విషయంను కుటుంబ సభ్యుల కు మరియు కుల పెద్ద మనుషులకు చెప్పడం తో వారు మందలించగా అట్టి విషయం మనుసులో పెట్టుకొని తేది 25.10.2025 రోజు ఉదయం 05.30 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లి పోయినాడు. అని తన గురించి బందువుల దగ్గర మరియు చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము ఎస్సై డి.నాగరాజు రామన్నపేట.

## రేపు గ్రీవెన్స్ రద్దు-పాఠశాలలకు సెలవు.

**- ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 29**
అప్డేట్ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమం ను రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా లోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్ ను రద్దు చేయడం జరిగిందని, తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతధంగా ఉంటుందని అన్నారు.భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేపు అనగా 30/10/2025 ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించనైనది.

## 2019 సంవత్సరపు కేసు విజయవంతం.
## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 29**
వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 సంవత్సరంలో నమోదైన కేసులో, నర్సాపురం గ్రామానికి చెందిన కవాటి మహేశ్, కవాటి నరేశ్, కవాటి శివ, ఎనుగుల ఉప్పలయ్య, జక్కుల రామకృష్ణ మరియు కవాటి సుధర్షన్ అనే ఆరుగురు నిందితులు మహిళపై దాడి చేసి, గాయపరిచిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నం.198/2019, %ఖ/ం 143, 147, 324, 354 తీ/ష% 149 ఐపిసి సెక్షన్ కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అధికారి శ్రీ పి. శివనాగ ప్రసాద్, (ప్రస్తుతం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాగోల్ పోలీస్ స్టేషన్) ఆధారాలను సేకరించి, సాక్ష్యాలతో కోర్టులో చార్జ్‌షీట్ సమర్పించారు. ఈ రోజు (29.10.2025) విచారణ పూర్తయి, యస్. శిరీష, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, రామన్నపేట నిందితులందరినీ దోషులుగా నిర్ధారించి, ప్రతి ఒక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.500/- జరిమానా విధించింది. ఈ కేసు విచారణలో ఎ పి పి పి. వెంకట అవినాష్ సమర్థంగా వాదించారు. కేసు విజయవంతంగా పూర్తికావడంలో సహకరించిన సి డి ఓ ఎ. రామచారి, పి సి 3060 వలిగొండ పోలీస్ సిబ్బందికి అభినందనలు. యస్. శిరీష, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట

## హెూతి (కె) డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెంటనే నీటి సరఫరా - కనీస సౌకర్యాలు కల్పించాలి

**- సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ డిమాండ్**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హెూతి(K) డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలకు గృహాలు కట్టించి ఇచ్చినా, వాటికి అవసరమైన కనీస సౌకర్యాలు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి సరఫరా, పరిసరాల శుభ్రత, వీధి లైట్లు, కిటికీల అద్దాలు వంటి మౌలిక అవసరాలు ఇప్పటికీ అందుబాటులో లేకపోవడంతో వందలాది లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని మహిపాల్ హెచ్చరించారు. ప్రజలు మౌలిక సదుపాయాలు అందుకునే హక్కు ఉందని, వాటిని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. స్పందించిన డిఏఓ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి బక్కన్న, లబ్ధిదారులు శివకుమార్, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చు వారి వివాహ వేడుకకు హాజరైన మాజీ AMC చైర్మన్ MNR, సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం వెలుతురు అక్టోబర్ 29:**
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ కి చెందిన బచ్చు తాండవ లక్ష్మి-లక్ష్మీనారాయణ దంపతుల కుమార్తె ప్రణతి వివాహము వరుడు రామ్ నాథ్ తో హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహెూత్సవ వేడుక కు కేసముద్రం మాజీ AMC చైర్మన్ మర్రి నారాయణ రావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గార్లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వోలం చంద్రుడు, వోలం గోవర్ధన్, ఎర్రంశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# సిజెఐ గవాయ్ పై దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన

- **విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపు చర్య.**
- **సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**
- **రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశ ద్రోహులే.**
- **న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ.**
- **ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**





**నల్లగొండ వెలుతురు అక్టోబర్ 29:**
భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని ,కేసులు పెట్టలేదని ,న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదని ,మానవ హక్కుల కమిషన్ స్పందించలేదంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని,చట్టాలకు విలువ ఇవ్వడం లేదు కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరని తెలిపారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రియాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రియాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ, కొమిరే స్వామి మాదిగ, కూరపాటి కమలమ్మ మాదిగ, పోలే యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# లక్ష కోట్ల టర్నోవర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు

## రైతులకు చెరుకు హార్వెస్టర్లు అందజేసిన చైర్మన్ ప్రతాప్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
తెలంగాణ గ్రామీణ బ్యాంకు లక్ష కోట్ల రూపాయల టర్నోవర్ లక్ష్యంతో ముందుకు సాగుతోందని టి.జి.బి చైర్మన్ కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు చెరుకు హార్వెస్టర్ యంత్రాలను అందజేసిన కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.బి ఆర్.ఎం సమతా, సి.ఎం (బిజినెస్) హబీబుల్లా, స్థానిక శాఖ మేనేజర్లు శివ ప్రసాద్, రామకృష్ణ, నాబార్డ్ డిజిఎం కృష్ణ తేజ, గణపతి షుగర్స్ జనరల్ మేనేజర్ కృష్ణ మనోహర్, హార్వెస్టర్ కంపెనీ ప్రతినిధులు, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బ్యాంకు అధికారులు, హార్వెస్టర్ యజమానులతో కలిసి యంత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు కోటి రూపాయల చెక్కును మెప్మా అధికారుల చేతుల మీదుగా, భీమా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, టి.జి.బి పరిధిలో ప్రస్తుతం 935 శాఖలు పనిచేస్తున్నాయని, రూ.77 వేల కోట్ల టర్నోవర్ ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 25 కొత్త శాఖలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. వాణిజ్య బ్యాంకులకు సమానంగా డిజిటల్ సేవలను అందిస్తూ, గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధికి తమ బ్యాంకు కృషి చేస్తోందని తెలిపారు. రైతులు సకాలంలో చెరుకును నరికి ఫ్యాక్టరీలకు పంపకపోతే నష్టాలు వాటిల్లతాయని, గ్రామీణ ప్రాంతాల్లో కార్మికుల కొరతను దృష్టిలో ఉంచుకుని యంత్రీకరణ అవసరం ఉందని చెప్పారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం కింద గతంలో 4 చెరుకు హార్వెస్టర్లు, ఇప్పుడు 6 కొత్త యంత్రాలను కలిపి మొత్తం 10 హార్వెస్టర్లను రైతులకు మంజూరు చేశామని వెల్లడించారు.





# స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- రేపు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపు...**




**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం జహీరాబాద్ నగరంలోని సంక్షేమ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ ఏరియా అధ్యక్షుడు హరీశ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా రూ.8,150 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, దీనివల్ల వేలాది పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రైవేట్ కాలేజీల యజమానులతో చర్చలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం రూ.1,200 కోట్లను రెండు దఫాలుగా విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వం పట్ల విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఒత్తిడి తెచ్చే భాగంగా, ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు పాల్గొననున్నాయని వెల్లడించారు. విద్యార్థుల హక్కుల కోసం ప్రతి విద్యార్థి, యువజనుడు, మేధావి చురుకుగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభి, చిన్న, కోటిరెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార జోరు పెంచిన బీజేపీ

**- మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో కలిసి ప్రచార సమావేశంలో పాల్గొన్న బీజేపీ టౌన్-2 అధ్యక్షులు రమేష్ రెడ్డి**



**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 29:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తూ ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని నవోదయ కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత ప్రచార సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, జహీరాబాద్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి బసంతపూర్, స్థానిక నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, యువమోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో బీబీ పాటిల్ మాట్లాడుతూ, ప్రజలకు అభివృద్ధి, పారదర్శక పాలన అందించగల శక్తి ఒక్క బీజేపీకే ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ అభ్యర్థి ఘన విజయం సాధిస్తాడని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని అభివృద్ధి దిశలో తెలంగాణ రాష్ట్రం కూడా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం రమేష్ రెడ్డి బసంతపూర్ మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలసి పనిచేయాలి. బీజేపీ అభ్యర్థి విజయమే తెలంగాణలో మార్పుకు నాంది అవుతుంది. ప్రజల సమస్యలను పరిష్కరించగలిగేది మోదీ ప్రభుత్వం మాత్రమేనని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూసుఫ్‌గూడ ప్రాంతీయ నాయకులు, యువమోర్చా, మహిళా మోర్చా, బీజేపీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నేత రంగు భాస్కరాచారి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 29:**
బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి చిన్న కుమారుడు విశ్వ సాయి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కరీంనగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు విశ్వసాయి , శివాని లను ఆశీర్వదించారు.

## మానేరు జలాశయం రెండు గేట్ల ఎత్తివేత

**- దిగువకు నాలుగువేల క్యూసెక్కుల నీటి విడుదల**



**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 29:**
మెంథా తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోయర్ మానేరు జలాశయం ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు ప్రాంతాల నుంచి ఇన్ఫ్లో వచ్చి చేరుతుండగా జలాశయం సామర్థ్యం నిండడంతో అధికారులు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రాజెక్టులో ఇప్పటికే పూర్తిస్థాయి 24 టీఏంసి ల నీరు పూర్తి స్థాయిలో నిండడంతో రెండు గేట్లను ఎత్తి నాలుగువేల క్యూసెక్కుల నీటినీ దిగువకు వదులుతున్నామని తెలిపారు. ప్రాజెక్టుకు వచ్చే నీటి ఇన్ఫ్లో ఆధారంగా నీటి విడుదల కొనసాగుతుందని అధికారులు తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీకి తప్పిన వరద ముప్పు

## ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలతో వరద నీటి మళ్లింపు

**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 29:**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ గుట్టల నుండి భారీగా వరద నీరు వస్తోంది ఆ వరద లక్కారం చెరువుకు చేరుకుంటుంది... అక్కడి నుండి చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ఊర చెరువుకు ఈ వరద తాకిడి మొదలైంది.. ఊర చెరువుకి వరద పోటెత్తినట్లయితే మున్సిపాలిటీలోని సగం వరకు కాలనీలో నీటమునిగే ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీటిని మళ్ళించాలని ఓవైపు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూనే తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు.. బుధవారం రోజున లక్కారం వద్ద వచ్చే వరద నీటిని మళ్లించడానికి వీలుగా ఉన్న కాలువను యంత్రాలతో క్లియర్ చేయించి వరద నీటిని చిన్న మూసి నది వైపు మళ్లించారు ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది దీంతో వరద నీటి ప్రభావం ఉర చెరువుపై పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో మున్సిపాలిటీలోని కాలనీలు వరద ప్రభావానికి చిక్కుకోకుండా చెక్ పెట్టినట్లయింది... చౌటుప్పల్ మున్సిపాలిటీని వరద బారిన పడకుండా ఉండేలా ఎమ్మెల్యే ముందస్తుగా చేపట్టిన చర్యలకు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...





# జేపల్లిలో భారీ వర్షం అత్యవసరం అయితేనే బయటకు రావాలి

**వెలుతురు, కల్వకుర్తి అక్టోబర్ 29 :**
మొంథా తుఫాను ప్రభావంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షం కురి సింది. చారకొండ మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో రోడ్లపై వరద నీరు చెరు వులను తలపిస్తుంది. పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలు జలా మయంగా మారాయి. వర్షాలకు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలను మండల అధికారులు హెచ్చరించారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి

నాగర్ కర్నూలు జిల్లాలో చారకొండ మండలం పరిధిలోని వివిధ గ్రామా లోని వ్యవసాయ పొలంలో భారీ వర్షానికి చేతికి వచ్చిన వరి, పత్తి పంట పూర్తిగా దెబ్బతింది. తుఫాన్ ప్రభావం వల్ల వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షానికి వరద మొత్తం వరి, పంట చేనులో నుంచి వెళ్ల డంతో వరి చేను పూర్తిగా నేలకు ఒరిగింది. చేతికొచ్చిన పంట నేల పాలు కావడంతో రైతు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.




# పాత్రికేయ స్వాప్నికుడి జీవితం - నిరంతర అక్షర యజ్ఞాన్ని ఆవిష్కరణ

## - జస్టిస్ రాదారాణి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**
23 ఏళ్ల క్రితమే యువకుడిగా కలం పట్టి 72 సంవత్సరాలుగా నిర్విరామంగా రాస్తున్న కలం ఎస్ వినయ కుమార్ అని తృప్తే.. ఎరుగని ఆయన కలం నిజాయితీ, నిబద్ధత, కచ్చితత్వం, నిష్పాక్షికత, సామాజిక బాధ్యత పాత్రికేయ విలువలకు చెరగని తలమానికంగా నిలిచిన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించే అవకాశం ఇచ్చిన వినయకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు పేపర్ బాయ్ టు ఎడిటర్ గా ఎదిగిన వినయ కుమార్ గారి జీవిత చరిత్ర ను సుందరయ్య కళా నిలయం లో 29 సాయంత్రం 7 గంటలకు ఆవిష్కరించారు పుస్తకావిష్కర్త హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాదారాణి మాట్లాడుతూ కలాన్ని కాలాన్ని రచన జీవితాన్ని కమ్యూనిజాన్ని నమ్ముకున్న జీవితం ఆయనది విద్యార్థి ఉద్యమం లో మార్క్సిజం పట్ల ఆచంచలమైన విశ్వాసం సిపిఎం విధానాల పట్ల నిబద్ధత ఆయన జీవితం కొనసాగింది అని అన్నారు సకల కలల పట్ల అవగాహన కలిగి ఉన్నారని అన్నారు వినయ్ కుమార్ కి విలువలే వారికి ఆభరణాలు విలువలు తప్పని విల్లు కనుకనే పాత్రికేయ వృత్తికి నిఘంటువుగా భాసిల్లిన మహోన్నతుడని అన్నారు చైర్మన్ అప్ మీడియా చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ.. పత్రికా రంగం యుద్ధ భూమి వంటిది అందులో పని చేసే పాత్రికేయులు నిబద్ధతతో కూడిన ఒక సైనికులు సైనికుల చేతుల్లో తుపాకీ ఉంటుంది పాత్రికేయుల చేతుల్లో కూడా అంతే బలం కలిగిన కలాలు అలాంటివే.. అని అన్నారు అప్రమత్తగల సమర్థుడైన జర్నలిస్టు ప్రూఫ్ రీడింగు నుంచి పేజీ మేకప్ వరకు పరిశోధనాత్మక జర్నలిజం నుంచి మకుటాయమాన అనువాద రచనల వరకు పరిణితి చెందిన రచయిత ఎస్ వినయ్ కుమార్ అని అన్నారు అనేక యువ రచయితలకు రెక్కలు తొడిగి ఎందరినో ఎగరేసిన గాడ్ ఫాదర్ మల్టిపుల్ ఎడిటర్ అని అన్నారు. అల్లం నారాయణ మాజీ ఎడిటర్ నమస్తే తెలంగాణ మాట్లాడుతూ ఒక మంగలి వృత్తి పేపర్ బాయ్ నుండి ఎడిటర్ కావడం విశేషం అని కులాంతర వివాహం చేసుకోవడం ధైర్య సాహసాలతో కూడినదని అన్నారు సాంస్కృతిక, సేవ కార్యక్రమాల కేంద్రం గా తీర్చి దిద్దారని అన్నారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి కదిలే విజ్ఞాన సర్వస్వం అని అన్నారు సాహిత్య బలం విషయ పరిశీలనం, చరిత్ర తులనం, స్వతంత్ర బుద్ధి,తన రచనలన్నింటిలో వ్యక్తమవుతాయి అని అన్నారు మాజీ సమాచార హక్కు కమీషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ ఒక పాత్రికేయ స్వాప్నికుడి , అక్షర యజ్ఞం అతని జీవితం ఇది పాత్రికేయ మిత్రులకు ఈ పుస్తకం అపురూప సమాచార విందు అని కొనియాడారు తన జీవితాన్ని సిరా గా మలిచి రాసిన పుస్తకం అని అన్నారు తన డ్రైవర్ ని కూడా సొంత బిడ్డ గా చూసిన వైనం ఎస్వీ కే సిబ్బందిని ఎవరిని అడిగితే చెప్పిన మాటలు అబ్బురపరిచాయి అని అన్నారు మాజీ ప్రజాశక్తి సంపాదకులు తెలకపల్లి రవి మాట్లాడుతూ ప్రతి పత్రికకు ఎడిటర్ అనేవారు అత్యంత కీలకమైన వ్యక్తి , ప్రధాన బాధ్యత కలిగిన వారు ముఖ్యమైన వ్యక్తిగా ఉండటం కన్నా మంచి వ్యక్తిగా సామాజిక దృక్పథం కలిగి ఉండడం ప్రధానం ఇది జగత్ జీవన తాత్వికత అని అన్నారు ఆ మంచి వ్యక్తి వినయ కుమార్ అని తన రచన ఉత్తమ విలువల అధ్యయనాలు పాఠకుల ముందు ఉంచుతుందని ఒక మంచి నవల లా సాగుతూ అరుదైన ఫోటోలు అద్భుత సమాచార కరదీపిక అని అభివర్ణించారు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఎడిటర్ అనే వారు అనుభవజ్ఞులైన నిపుణులైన వైద్యులతో సమానమని అంత నిశితంగా పరిశీలించి వార్తను ప్రచురించే వారిని అన్నారు ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కృష్ణ, పెద్ద అమ్మాయి ఉజ్వల వేదిక పై ఆహ్వానించారు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం




**హైదరాబాద్,అక్టోబర్29( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కదిలిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:**



గత రెండు రోజులుగా పడుతున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అవడంతో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ డివిజన్లోని వివిధ బస్తీలలో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారు. అందులో భాగంగా జొరమండలి అధికారులు మ, హైడ్రా సిబ్బందితో కలిసి లోతట్టు ప్రాంతాల్లో ఆగి ఉన్న నీటిని తొలగించడానికి చర్యలు చేపట్టారు. వర్షాలు ఎక్కువగా ఉన్నా కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అవసరం అయితేనే బయటికి రావాలని కోరారు. డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వారు వెంటనే కార్పొరేటర్ కార్యాలయానికి తెలియ చేయాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాకి, జైస్వాల్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు



# ఆసుపత్రుల్లో మందులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పైసలివ్వకపోతే ఎలా?

- నా పార్లమెంట్ పరిధిలో మందులకు కూడా నేనే పైసలిస్తా....
- ఆ ప్రతిపాదనలు పంపండి
- కలెకర్లూ....ఇకపై మీరు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి శాఖల వారీగా చర్యలు తీసుకోండి
- ఇకపై కేంద్ర పథకాలపై ప్రతి నెల ప్రోగ్రెస్ రిపోర్ట్ ను మీడియాకు రిలీజ్ చేయాల్సిందే
- కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా... ప్రజలకు తెలియజేయకపోతే ఎట్లా?
- కరీంనగర్ లో యూజీడీ అట్టర్ ఫ్లాప్...
- అమ్రుత్ స్కీం పూర్తి పర్యవేక్షణ, బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే
- గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాక కట్టెల పొయ్యిపై ఎందుకు వండుతున్నారు?
- ఆర్ అండ్ బి పనులు నత్తనడకన పనులు చేస్తుంటే ఏం చేస్తున్నారు?
- తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం ఇంకెంత కాలం?
- గన్నేరువరం నుండి బెజ్జంకి రోడ్డు పనుల్లో తీవ్ర నిరక్ష్యం ఏల?
- నిరంతరం అధికారులు ఎందుకు తనిఖీలు చేయడం లేదు?
- ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం సహించే ప్రసక్తే లేదు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధికారులు ట్రీట్ మెంట్ తీసుకుంటే సామాన్యులకు కూడా భరోసా వస్తుంది
- దిశ సమీక్షలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్..
- శాఖల వారీగా అధికారుల నిర్లక్ష్యంపై నిలదీసిన కేంద్ర మంత్రి
- షనల్ హైవేస్, సోలార్, పరిశ్రమల శాఖలపై సుధీర్ఘ సమీక్ష
- సోలార్ అధికారుల పనితీరుపై మండిపడ్డ కేంద్ర మంత్రి
- బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా విశ్వకర్మ, పీఎంఈజీపీ రుణాలెందుకు ఇవ్వడం లేదని ప్రశ్న




**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 29:** గ్రామాలు, పట్టణాల్లో అమలవుతున్న కేంద్ర సంక్షేమ పథకాల విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇకపై కేంద్ర పథకాల అమలు తీరుపై శాఖల వారీగా ప్రతి నెల ప్రోగ్రెస్ రిపోర్ట్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా... ప్రజలకు తెలియజేయకపోతే ఎట్లా? అని ప్రశ్నించారు. వైద్, వైద్య రంగంతోపాటు రోడ్లకు సైతం మోదీ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులను ఖర్చు చేస్తోందన్నారు. ఆసుపత్రుల భవనాలు, మౌలిక సదుపాయాలకు నిధులిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆసుపత్రులకు మందుల ఖర్చుకు కూడా నిధులివ్వకపోడంతో రోగులు ఆసుపత్రులకు వస్తే ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఇకపై మందుల్లేవని, సూదుల్లేవనే ప్రశ్నే ఉత్పన్నం కావొద్దని, అందుకు అవసరమైన నిధులను తాను సీఎస్సార్ నిధుల ద్వారా సమకూరుస్తానని స్పష్టం చేశారు. ఆయా మందుల కోసం ఎంత ఖర్చవుతుందో ప్రతిపాదనలు పంపాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను కోరారు.

ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలకు సంబంధించి 'దిశ' సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో విద్య, వైద్యం, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీరాజ్, నేషనల్ హైవేస్, సోలార్, పరిశ్రమల శాఖలపై సుధీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే....

### యూజీడీ అట్టర్ ఫ్లాప్...

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఎక్కడ పడితే అక్కడ గుంతలు తవ్వి వదిలేశారు. కోట్ల నిధులను వృధా చేశారు. పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ లో ఎంత మంది ఉన్నారు? కేవలం ముగ్గురే ఉన్నారు. ఈ ముగ్గురితో ఏమైతది? వందల కోట్ల రూపాయల నిధులు వృధా అయ్యాయి. ఈ సారి 79 కోట్లు యూజీడీ కోసం నిధులున్నాయి. ఇది గాక 2008లో రూ. 84 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులన్నీ వృధా అయ్యాయి. ఇంటి నీళ్లు పోవడానికి యూజీడీ. కానీ ఇండ్లకే కనెక్షన్లు ఇవ్వలే. ఇగ దానివల్ల లాభమేంది? మీ అందరికీ పైసలు ముట్టినయ్. కాంట్రాక్టర్ బతుకు గల్లంతైంది. కష్టపడి నిధులు తీసుకొచ్చిన. కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను ఇక్కడికి తీసుకొచ్చిన. అయినా కరీంనగర్ తీరు మారకపోతే ఎట్లా? మీటింగ్ పెట్టినప్పుడే ఏదో సాకులు చెబితే ఎట్లా? ఇన్నాళ్లు సమస్యలు ఎందుకు చెప్పలేదు? ఇకపై మున్సిపల్ కమిషనరే అమ్రుత్ 2 పనులపై మానిటరింగ్ చేయాలి. సిరిసిల్ల జిల్లాలో 40 శాతం పనులు కూడా కాలేదు. సంబంధిత కలెక్టర్ దీనిపై పూర్తి దృష్టి పెట్టండి.

అమృత్ 2.0 నిధులతో.. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు వాటికి అనుబంధంగా ఉన్న విలీన గ్రామాల్లోనూ తాగునీటి ప్రక్రియను మెరుగుపరిచేందుకు వీటిని వెచ్చిస్తున్నాం. అయితే ఈ పనుల్లో విషయంలో చాలా ఆలస్యం జరుగుతుంది. కరీంనగర్ తో పాటు అన్ని మున్సిపాలిటీలో రిజర్వాయర్లు సంపులు ఇంకా పూర్తి కాలేదు. పైప్ లైన్ల ఏర్పాటు విషయంలోనూ జాప్యం జరుగుతుంది. పనులు ఆలస్యం అవ్వడం IN TIME లో కంప్లీట్ కాకపోవడంతో ఇలా పేపర్లలో కథనాలు వస్తున్నాయి. పనులని స్పీడ్ అప్ చేయాలి ఎప్పటికప్పుడు ఫీల్డ్ కి వెళ్లి పరిశీలించాలి. కరీంనగర్ కార్పొరేషన్ కు Rs. 145 కోట్లు, హుజురాబాద్ మున్సిపాలిటీ కి 16.25 కోట్లు, జమ్మికుంట మున్సిపాలిటీ 33 కోట్లు, చొప్పదండి మున్సిపాలిటీ 36. 30 కోట్లు సిరిసిల్ల మున్సిపాలిటీకి 104 కోట్లు, వేములవాడ మున్సిపాలిటీ 13.35 కోట్లు మంజూరయ్యాయి. కరీంనగర్ కార్పొరేషన్ లో పైప్ లైన్ల నిర్మాణం 45 శాతం పూర్తయింది. ఇతర కన్స్ట్రక్షన్ వర్క్స్ 14 శాతమే పూర్తయ్యాయి. సిరిసిల్లలో పైప్ లైన్ 43% పూర్తయితే కన్స్ట్రక్షన్ కేవలం మూడు శాతమే అయ్యాయి వేములవాడలో పనులు స్పీడప్ కనిపిస్తుంది. అంతటా ఇలా ప్రోగ్రెస్ పెరగాలి. అసలు ఈ ఏడాదికల్లా మొత్తం పనులు పూర్తవ్వాలి.

### ఎంపీ లాడ్స్ ప్రొసీడింగ్స్, టెండర్ల విషయంలో జాప్యమేల?

ప్రతిరోజు మా ఇంటి ముందు, ఎంపీ ఆఫీస్ కు వేల మంది వస్తుంటారు. చిన్న చిన్న సమస్యల కోసం వినతి పత్రాలు ఇస్తుంటారు. ఎంపీ లాడ్స్ నిధులు కేటాయిస్తున్నం. ఈ 6 నెలల్లోనే 3 కోట్ల 72 లక్షల రూపాయలు ఖర్చు చేసినం. సిరిసిల్ల జిల్లాలో రూ. 5.2 కోట్లు ఖర్చు చేసినం. నిధుల వినియోగంలో కరీంనగర్ ఎంపీ స్థానం అగ్రస్థానంలో ఉంది. కాకపోతే ప్రొసీడింగ్స్, టెండర్స్ పేరుతో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్, పీఆర్ డిపార్ట్ మెంట్ లో టెక్నికల్ శాంక్షన్స్ అయ్యాక కూడా నెలల తరబడి అగ్రిమెంట్ కావడం లేదు. గ్రౌండ్ కావడం లేదు. ఇకపై అట్లా చేయడానికి వీల్లేదు. సీపీఓ నుండి ప్రొసీడింగ్స్ వచ్చిన వారం రోజుల్లోనే టెండర్లు కావాలి. టెండర్లు అయిన వెంటనే పనులు ప్రారంభం కావాలి.

### విద్యాశాఖ మాకు ఫేవరేట్ శాఖపై.... అద్భుత ఫలితాలు రావాల్సిందే...

ఇది కరీంనగర్ కలెక్టర్ కే కాదు నాకు కూడా ఫేవరేట్ శాఖ.. మా నాన్న కూడా ఈ శాఖ లోనే సేవ చేశారు. నేను కూడా ఎంపికైన రెండు టర్మ్ లలో విద్యాశాఖ పై ఫోకస్ పెట్టాను. ఒకరకంగా చెప్పాలంటే విద్యాశాఖకు కేంద్ర ప్రభుత్వము అన్ని రకాల నిధులను సమకూరుస్తుంది. మీ అందరికీ తెలుసు. నేను పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే సమయంలో చాలామంది విద్యార్థులు కంటతడి పెట్టారు. ఇక్కడ అన్ని శాఖ అధికారులు ఉన్నారు. కాబట్టి వీళ్లకు చెప్పాలని ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాను. బాలలకు, బాలికలకు సైకిల్ అనేది మొదటి ఆస్తి. వాటిని అందించడం వల్ల సకాలంలో బడికి వెళ్తున్నారు. సాయంత్రానికి ఇంటికి తిరిగి వస్తున్నారు. ఇంకా స్కూళ్లలో చాలా సమస్యలున్నాయి. దయచేసి ఆఫీస్ కే పరిమితం కాకండి. రాబోయే 15 రోజుల్లో విద్యాశాఖ అధికారులంతా స్కూళ్లను వెళ్లి విజిట్ చేయండి. సమస్యలను తెలుసుకోండి. రిపోర్ట్ తయారు చేసి నాకివ్వండి. వీలైనంత మేరకు వాటి పరిష్కారానికి నావంతు క్రుషి చేస్తా.. అన్ని స్కూళ్లలో వాటర్ ప్లాంట్ పెట్టేందుకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముందుకొచ్చారు. ఆయన సాయం తీసుకోవాలని కోరుతున్నా.

### పీఎం శ్రీ పథకం నిధులను డైవర్ట్ చేస్తే సీరియస్ యాక్షన్ తప్పదు...

అటు సిరిసిల్ల జిల్లా ఇటు కరీంనగర్ జిల్లాలో ఎక్కువ స్కూళ్లకు నిధులు తీసుకొచ్చాను. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిన్ కలిసి.. నా పార్లమెంట్ పరిధిలో అన్ని మండలాల్లో వీలైనంత ఎక్కువ పాఠశాలలకు ఈ స్కీంను అమలు చేయాలని వినతిపత్రం ఇచ్చాను. అతి త్వరలోనే మరిన్ని బడులకు ఈ స్కీం వస్తుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం కరీంనగర్ లో 22 పాఠశాలలో.. సిరిసిల్ల జిల్లాలో 16 పాఠశాలకు ఈ స్కీమ్ లో ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు ఏడాదికి రూపాయలు 40 లక్షలు అందిస్తున్నాం. ఇలా 5 ఏళ్లు అందిస్తాం. ఇంతవరకు ఎవరు కూడా అంత పెద్ద మొత్తం ఇవ్వలేదు. ఈ నిధులను సమగ్రంగా ఉపయోగించుకుంటే విద్యార్థుల భవిష్యత్తు మారిపోతుంది. ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ బడులు గుర్తింపు పొందుతాయి. ఇందులో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో పోటీపడతారు. ఆదర్శంగా నిలుస్తారు. ఇప్పటికే మొదటి విడుత నిధులు వచ్చాయి. కొన్నిచోట్ల పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఒక్క కరీంనగర్ జిల్లాలోని %=౦% .1.67 కోట్లు నిధులు వచ్చాయి. అయితే ఈ నిధుల ఖర్చు విషయంలోనూ విద్యార్థుల కు అవసరమైన పనులు కు ఖర్చు చేస్తేనే బాగుంటుంది. ఎలాగూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు ఏ నిధులు ఇవ్వకపోవడం వల్ల ఈ నిధులను వేరే పనులకు డైవర్ట్ చేస్తున్నారు. బడిబాట కార్యక్రమానికి కూడా ఈ నిధులను ఖర్చు చేశారు. ఇకపై డైవర్ట్ చేస్తే సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరిస్తున్నా. కరీంనగర్, సరిసిల్ల కలెక్టర్లు...ఇకపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి

### ఉజ్వల సిలిండర్లు ఇచ్చాక కట్టెల పొయ్యిపై ఎందుకు వండుతున్నారు?

ఇక మధ్యాహ్న భోజన పథకం విషయానికి వస్తే.. నేను గత దిశ మీటింగ్ లో చెప్పాను. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే సమయం లో కట్టెల పొయ్యి మీద వండితే విద్యార్థులకు పొగ వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని చెప్పాము. కొన్ని పాఠశాలలో కూడా ఇచ్చాము. సిరిసిల్ల జిల్లాలో 464 పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు అందించారు. అయినా అక్కడ కట్టెల పొయ్యిపైనే ఎందుకు వండుతున్నారు. సిలిండర్లు అయిపోగానే వాటిని పక్కనపడేస్తే ఎలా? కరీంనగర్, సిరిసిల్ల కలెక్టర్లు వెంటనే గ్రౌండ్ కు వెళ్లి తనిఖీ చేయాలి. మిడ్ డే మీల్స్, అంగన్ వాడీ గుడ్లు పక్కదారి పడుతున్నాయి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పిల్లలకు కచ్చితంగా గుడ్లు అందాలి. అట్లాగే గ్యాస్ పొయ్యిలపైనే ఇకపై మధ్యాహ్న భోజనం వండేలా చర్యలు తీసుకోవాలి. మిగతా పాఠశాలలోనూ ఇది ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా డిఈవోలు దృష్టి పెట్టాలి. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి.

### పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు

కరీంనగర్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి పనులెందుకు తీవ్ర జాప్యం అవుతున్నాయి? సమస్య ఏంది? జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లను, నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. జిల్లాలో కాంట్రాక్టర్లంతా సిండికేట్ గా మారి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నారు. పాత బిల్స్ సాకుతో పనులు ఆపితే ఎట్లా? కేంద్రం ఠంచన్ గా నిధులిస్తోంది కదా? రాష్ట్రం నిధులివ్వడం లేదని కేంద్ర నిధులకు సంబంధించి పనులెందుకు ఆపుతున్నారు? ఒక్కడే కాంట్రాక్టర్ రాష్ట్ర, కేంద్ర పనులే చేపడితే ఎట్లా? ఒక్క కాంట్రాక్టరే 9, 10 పనులు చేపడితే ఎట్లా? వేరే వాళ్లకు అవకాశమివ్వరా? పోనీ ఆ పనులు కాంట్రాక్ట్ తీసుకుంటే సకాలంలో పూర్తి చేయాలనే సోయి లేకుంటే ఎట్లా? అధికారులు ఏం చేస్తున్నారు? ఇకపై సీరియస్ యాక్షన్ ఉంటుంది. వెంటనే కాంట్రాక్టర్లకు ఈ విషయం చెప్పండి. సిరిసిల్లకు సంబంధించి మార్చిలోపు పనులన్నీ పూర్తి చేయాల్సిందే. నోటీసులతో సరిపెడితే సరిపోదు. చర్యలు ఉండాల్సిందే. CRIF (సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) పనులు ఆలస్యమైతే ఎట్లా?కరీంనగర్లో ఆర్ అండ్ బి అధికారులు కొంచెం పనుల విషయంలో neglect చూపిస్తున్నారు. గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ మానేరు డ్యామ్ పైన వంతెన కోసం రూ .77 కోట్లను తీసుకొచ్చాను. దాదాపు రెండు నెలలు దాటుతున్న ఇప్పటివరకు అసలు అక్కడ ఏం సర్వే చేశారు? ఏమీ అంచనాలు వేశారు? అనేది ఇప్పటివరకు చెప్పలేదు. అసలు ఏం చేస్తున్నారో చెప్పండి?.

కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు ఎందుకు లేట్ అవుతున్నాయి. రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోయని మొత్తం నిధులన్నీ కేంద్రమే ఇచ్చేలా చేశాను కదా? అయినా పనులెందుకు లేట్ అవుతున్నాయి? ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని మీరు గతంలో నాకు మాట ఇచ్చారు? కానీ ఇప్పటికీ అట్లనే ఉంది. ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఇక మీరు, మేం ఉండి లాభమేంది? ఇకపై సీరియస్ గా వర్క్ చేయండి.

### ఆసుపత్రుల నిధులన్నీ దాదాపుగా కేంద్రమే ఇస్తోంది...అయినా ఆశించిన రిజల్ట్స్ లేకపోతే ఎలా?

జిల్లాలో ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందుతుందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ నిధులే..! అయినా ఇవి కేంద్రం నిధులేననే సంగతి ప్రజలకు మీరెందుకు తెలియజేయడం లేదు? జాతీయ ఆరోగ్య పథకం(ఎన్ హెచ్ఎం) ద్వారా ఇటు కరీంనగర్ అటు సిరిసిల్ల జిల్లాకు ఏడాదికి దాదాపు రూ. 80 నుంచి 100 కోట్ల వరకు నిధులు వస్తున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవఖానలు.. పట్నాల్లో ఉన్న బస్తీ దవాఖానాల నిర్మాణాల నిధులను కేంద్రమే ఇస్తుంది. నిధులను దుర్వినియోగం చేయకుండా పక్కగా పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. సిరిసిల్ల జిల్లాలోనూ కోట్లాది రూపాయలు వచ్చాయి .ఖర్చు చేశామని లెక్క చూపించారు. కానీ దేని దేనికి ఎంత ఖర్చు చేశారనే సమగ్రమైన రిపోర్ట్ లేదు ఆ రిపోర్టు నాకు పంపించండి. మీరు ఒకటే గుర్తుపెట్టుకోండి వైద్య ఆరోగ్యానికి కేంద్రం అమితమైన ప్రాధాన్యతనిస్తుంది. గత ప్రభుత్వం.. ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయడానికి వెనుకడుగు వేసింది. నేను గత ప్రభుత్వంలో చాలాసార్లు ఇదే విషయాన్ని మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాను. ఎట్టకేలకు ఈసారి ఆయుష్మాన్ భారత్ కింద పేదలకు ట్రీట్మెంట్ అందుతుండటం మంచి పరిణామం. దయచేసి ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు ఉండే విధంగా మీరు చూడండి. ఎక్కడైనా కొందరు మిస్ అయినా కచ్చితంగా వాళ్లకు కూడా అందించండి. గత నెలలో వేములవాడ ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు 20 మందికి డెలివరీ చేశారు అక్కడి సిబ్బందికి నా అభినందనలు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు వైద్యం అంది విషయంలో భరోసా కల్పించాలి. జిల్లాలోని ఆసుపత్రులపై కలెక్టర్లు ప్రత్యేకంగా రివ్యూ పెట్టాలి. సరైన వైద్యం అందుకు పోవడంతో ప్రైవేట్ కి వెళ్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి కి వెళ్లే పేద ప్రజలంతా రూపాయలు యాభై వేలు లక్ష దాక ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం అన్ని నిధులిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మందులకు పైసలివ్వలేకతోంది. మరి రోగులు వస్తే ప్రయోజనం ఏముంది? అందుకే కరీంనగర్ పరిధిలో ఆసుపత్రుల్లో మందులకు ఎంత ఖర్చు అవుతుందో ప్రతిపాదనలు పంపండి. సీఎస్సార్ నిదుల ద్వారా వాటిని సమకూర్చేందుకు ప్రయత్నిస్తా. కరీంనగర్ పార్లమెంట్ పరిధి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నాయని అని ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి. ఈ విషయంలో కరీంనగర్ కలెక్టర్ గారిని మరొక్కసారి అభినందిస్తున్నాను మేడం తన ముక్కు కు సంబంధించిన సర్జరీ అక్కడే చేయించుకుని పేదలకు మెసేజ్ ఇచ్చారు. అందుకనే .. సూపరిండెంట్లు డిఎంహెచ్ఓ గారు.. మీరు ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు మరింత భరోసా కలిగించే విధంగా దృష్టి పెట్టండి. మీకు ఏది కావాలన్నా నన్ను అడగండి .నేను కేంద్రం నుంచి మాట్లాడి మీకు వైద్య పరంగా సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాను.

### అంగన్ వాడీలకు అందరికీ నేను ట్యాబ్స్ ఇస్తా...

అంగన్ వాడీలకు ఇచ్చిన మొబైల్స్ పని చేయడం లేదు. అందుకే నేనే ప్రతి ఒక్కరికీ ట్యాబ్స్ ఇస్తా. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలో ఎంత మంది అంగన్ వాడీలు ఉన్నారు? ఎన్ని ట్యాబ్స్ అవసరమవుతాయి? ప్రతిపాదన పంపండి. వెంటనే అందరికీ ట్యాబ్స్ పంపిస్తా. ఇకపై ప్రతి వారం అంగన్ వాడీ కేంద్రాలపై రివ్యూ చేయండి. ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందించే బాలామృతము, పాలు, గుడ్లు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు పరిరక్షణలో పెంచాలి. ఇప్పటికీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిన్నారుల్లో తక్కువ బరువు తక్కువ ఎత్తు ఉన్న చిన్నారులు ఉంటున్నారు. పలు పత్రికల్లోనూ తరచూ బాల్యం లో ఎదురయ్యే ఇబ్బందులు సరిగా అందని ఆహారం గురించి కథనాలు వస్తున్నాయి. పోషన్ అభియాన్ ద్వారా కేంద్రము పౌష్టికాహారానికి సంబంధించి అన్ని రకాలుగా సహకారం అందిస్తుంది. మిషన్ వాత్సల్య ద్వారా అనాధ పిల్లలకు పేదలకు ఒక రక్షణను ఇస్తూ వారికి ఆర్థికంగా సహకారం అందిస్తున్నాం. మిషన్ శక్తి ద్వారా మహిళల్లో ఒక మహిళల్లో ఒక భద్రతను భరోసాను కల్పిస్తున్నాం.

మిషన్ శక్తి అవగాహన కార్యక్రమాల్ని ఇంకా ఎక్కువగా పెంచండి. మహిళలు హింసకు గురి కాకుండా వేధింపులు ఎదుర్కోకుండా ఎలా రక్షణ పొందొచ్చు అనేది తెలియజెప్పండి. గత రెండు సమావేశాల్లోనూ నేను స్పష్టంగా చెప్పాను. భేటీ బచావో..భేటీ పడావో నిధులు ఏడాదికి రూపాయలు 30 లక్షలు చొప్పున వస్తున్నాయి వాటిని ఎక్కువగా ప్రచారం కోసం వాడుతున్నారు. ఎన్ని నిధులు పక్కదారి పడుతున్నాయి.? దాని వెనుక ఎవరున్నారు.? అనే విషయాలు నాకు తెలుసు. తప్పు చేసే వారి విషయంలో చర్యలు తప్పవు.

### సౌరశక్తి అధికారులు అసలు పనిచేస్తున్నారా?

సోలార్ సంబంధించి అధికారులు వచ్చారా.? అసలు సోలార్ డిపార్ట్మెంట్లో ఎంతమంది స్టాఫ్ ఉన్నారు.? ఆ వివరాలు చెప్పండి.? కలెక్టర్ గారు మీకు వీళ్ళ ఆఫీసు ఎక్కడ ఉందో Idea ఉందా.? అడిషనల్ కలెక్టర్ గారు తెలుసా మీకు ఆఫీస్ ఎక్కడ ఉంది? అసలు వీళ్ళు ఆఫీస్ ఎక్కడ ఉందో.. వీళ్ళు ఎక్కడ ఉంటారో వాళ్లకే తెలియదు. ఇక ప్రజలకు ఈ ఆఫీస్ ఉంది దీని వల్ల మనకి పథకాలు ఉన్నాయనేది ఎలా తెలుస్తుంది.

పోనీ అధికారులు ఏమన్నా గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారా..? అంటే అది కూడా ఎక్కడ కనబడడం లేదు. నా దాక వినబడడం లేదు. కరీంనగర్ జిల్లా అధికారి గారు.. Pm Surya Ghar (పీఎం సూర్య ఘర్) స్కీం కింద ఈ ఏడాదిలో ఎంతమంది లబ్ధిదారులకు మనం ఎంపిక చేసాం? ఈ స్కీం నిధులు ఎంత మంది వినియోగించుకున్నారు? 2025 26 సంవత్సరానికి సంబంధించి టార్గెట్ 34 పెట్టుకున్నారు. అందులో ఇప్పటివరకు ఒక్కటి కూడా లబ్ధి చేకూర లేదు. పోనీ ఎన్ని వందల దరఖాస్తులు వచ్చాయి.? ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటివరకు రెండు జిల్లాల్లో మీరు ఎన్ని గ్రామాలు పర్యటించారు ఎన్ని అవగాహన సదస్సులు పెట్టారు ఏం చేశారనేది ఒకసారి కలెక్టర్ గారికి రిపోర్ట్ ఇవ్వండి. అసలు మీ కార్యాలయం మీద పర్యవేక్షణ ఎవరికి ఉండడం లేదు. గతంలోనూ మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన ఫ్యాన్లు ఇష్టానుసారంగా.. పప్పు బెల్లం లెక్క పంచిపెట్టారు. రాజకీయ నాయకులు ఇళ్ల కు వాటిని ఇచ్చారు. లాస్ట్ మీటింగ్లో ఆ లబ్ధిదారుల జాబితా ఇవ్వమని ఇప్పటివరకు ఇవ్వలేదు. సోలార్ వల్ల బెనిఫిట్స్ ఎట్లా ఉంటాయి అనేది ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇక మీద మారండి. మార్పు చూపించండి. అదనపు సిబ్బంది అవసరమైతే ప్రతిపాదనలు పంపండి.

### రుణాలివ్వని బ్యాంకులకు నిధులివ్వకండి...

పరిశ్రమల శాఖకు సంబంధించి PMEGP (పీఎంఈజీపి) యూనిట్లకు సంబంధించిన లక్ష్యాలను హండ్రెడ్ పర్సెంట్ నెరవేర్చినట్టు రిపోర్ట్ లో చెబుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో బ్యాంకు అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారు. విశ్వకర్మ, పీఎంఈజీబీ వంటి పథకాల ద్వారా యువతకు పూచికత్తు లేకుండా రూ. 25 లక్షలదాకా రుణం ఇవ్వొచ్చు. కానీ బ్యాంకులు మాత్రం ఇవ్వకుండా చెప్పులరిగేలా తిప్పించుకుంటున్నాయి. ఇది కరెక్ట్ పద్ధతి కాదు. దీన్ని మార్చుకోవాలి. ఎక్కడైనా ఇబ్బంది సృష్టిస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయి. లీడ్ బ్యాంకు మేనేజర్ వెంటనే ఆ దిశగా బ్యాంకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలి.

### నేషనల్ హైవేస్ పై...

జాతీయ రహదారుల విషయంలో జాప్యం లేకుండా చూడండి. గట్టుపల్లి సహా కొన్న గ్రామాల ప్రజలు నాకు వినతి పత్రం ఇచ్చారు. యూ టర్న్ వంటి అంశాలు. వెంటనే పరిష్కరించండి. సాధ్యం కాకపోతే ప్రజలకు వివరించండి. కరీంనగర్ జగిత్యాల హైవే భూసేకరణను వెంటనే పూర్తి చేయండి.

# యోగి మార్క్ ప్రచారంలో కమలం



**హైదరాబాద్, అక్టోబరు 29, ( వెలుతురు)**

తెలంగాణలో యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారంలో దూకుడు పెంచింది. అందులో భాగంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారాన్ని తెలంగాణలోనూ చేపట్టి ప్రజలకు చేరువవ్వాలని ప్లాన్ చేసి.. దాన్ని ఇంప్లిమెంట్ చేసింది. ఈ ప్రచారంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లంతా పాల్గొన్నారు. పోలింగ్ బూత్ డివిజన్లను 78 శక్తి కేంద్రాలుగా విభజించుకుంది బీజేపీ. ఒక్కో శక్తి కేంద్రంలో 6 నుంచి 8 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. ఏ పోలింగ్ బూత్ లో ఎవరు ప్రచారంలో పాల్గొనాలనే అంశంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం జాబితా సిద్ధం చేయగా.. దాని ప్రకారం క్యాంపెయిన్ చేశారు. తెలంగాణలో కార్పెట్ బాంబింగ్ :. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కమల దళం కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాజకీయాల్లో మొదటిసారిగా కార్పెట్ బాంబింగ్ కార్యక్రమం నిర్వహించింది. కుండపోత వర్షానికి క్లౌడ్ బరెస్ట్ అన్నట్లు రాజకీయాల్లో ఒక్కసారిగా అలాంటి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడాన్ని కార్పెట్ బాంబింగ్ అంటారట. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి అని బీజేపీ నేతలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్టార్ క్యాంపెయినర్స్ 40 మందితో పాటు రాష్ట్ర నేతలందరూ ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ప్రచారంలో వెనకబడ్డారు అనే ఆరోపణలను పటాపంచలు చేసినట్లైందంటున్నారు కమలం పార్టీ నేతలు. సరే అది అలా ఉంచితే%ి% జూబ్లీహిల్స్ బైపోల్‌లో కమలం పార్టీ గెలుపు బాధ్యతను కిషన్‌రెడ్డి ఒక్కడే తన భుజాలపై మోస్తున్నాడా? అంటే ఔననే సమాధానం వస్తోంది. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్:. ఎన్నికల ప్రచారంలో ముఖ్య నేతలు ఎక్కువ సంఖ్యలోనే పాల్గొంటున్నా.. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందా లేదా అన్న సందేహాలు పార్టీ నాయకుల్లో వ్యక్తమౌతున్నాయట. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే భారమంతా ఆయనపైనే పడుతోంది. పార్టీ గెలిచినా ఓడినా బాధ్యత అంతా కిషన్‌రెడ్డిదే అనే ప్రచారం పార్టీలో సాగుతోందట. దీంతో కిషన్‌రెడ్డి ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం కిషన్‌రెడ్డి మార్గదర్శనంలోనే ఎన్నికల ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు పలు కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు. డివిజన్లవారీగా ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేపడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డికి 25 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కూడా ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వటంతో ఈసారి కచ్చితంగా మెరుగైన ప్రదర్శన చూపడంతోపాటు గెలుపు వాకిట నిలిచే అవకాశాలు కొట్టిపారేయలేమని కమలం నేతలు అంటున్నారు. గెలిచినా.. ఓడినా బాధ్యత ఆయనదే:. ఇక జూబ్లీహిల్స్ బైపోల్ అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు అన్నీ కిషన్ రెడ్డి భుజాలపై ఉన్నాయి. ఇదే అంశంపై ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కామెంట్ కూడా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకెలాంటి బాధ్యత లేదని, పూర్తి బాధ్యత కిషన్ రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. అయితే జూబ్లీహిల్స్ టికెట్ విషయంపై కిషన్ రెడ్డి, రాంచందర్ రావుల మధ్య వార్ నడిచిందనే ప్రచారం జరిగింది. కిషన్ రెడ్డి ఫైనల్ చేసిన అభ్యర్థిని రాంచందర్ రావు తిరస్కరించడంతో ఆ పంచాయితీ కాస్త హైకమాండ్ కు చేరినట్లుగా కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అభ్యర్థి అంశంలో ఎన్ని ప్రచారాలు జరిగినప్పటికి ఫైనల్ గా కిషన్ రెడ్డి పంతమే నెగ్గిందనే టాక్ నడిచింది. ఏమైనా కిషన్ రెడ్డికి ఈ బైపోల్ ప్రతిష్టాత్మకంగానే మారనుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు పార్టీ అన్ని బాధ్యతలు కిషన్ రెడ్డిపైనే మోపడం వెనక ఏం జరిగిందనే టాక్ నడుస్తోంది. సెమీ ఫైనల్ అంటూ బీజేపీ నేతల ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చే శాసన సభ ఎన్నికలకు సెమీ ఫైనల్ అంటూ నేతలు బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావాలంటే జూబ్లీహిల్స్ విజయంతో నాంధి పలకాలని పార్టీ నాయకత్వం చెబుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరు, కార్పొరేటర్లు అంతంతే. బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఉన్నా ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో లేదు. దీంతో వచ్చే ఏడాది జీహెచ్ఎంసీలో బీజేపీ జెండా ఎగురవేయాలని క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారట. జీహెచ్ఎంసీలో, రాష్ట్రంలో బీజేపీ కుర్చీ దక్కించుకోవాలంటే జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని నేతలు భావిస్తున్నారట.

## ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

**ఒంగోలు, అక్టోబరు 29, ( వెలుతురు)**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారుయాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది.సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# విరాహత్ అలీపై అసత్య ప్రచారం తగదు

### జర్నలిస్టుల హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నారు

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 29:** జర్నలిస్టుల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, మీడియా స్వేచ్ఛ మరియు మానవ హక్కుల రక్షణ కోసం మడమతిప్పని పోరాటం చేస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీపై జరుగుతున్న అసత్య ప్రచారం గర్హనీయమని చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్‌లు, కోశాధికారి అజం ఖాన్, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో విరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, తప్పుడు అర్థాల దిశగా మలచడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు%-%ఓటములు సహజం. కానీ వాటిని వ్యక్తిగత ద్వేషంగా మలచడం జర్నలిస్టుల విలువలకు విరుద్ధం అని వారు స్పష్టం చేశారు. కొంతమంది ప్రత్యర్థి సంఘాల నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం విరాహత్ అలీపై దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ నిజాన్ని తెలిసిన జర్నలిస్టులు అటువంటి



అసత్యాలను నమ్మరని మాకు పూర్తి విశ్వాసం ఉంది, అని వారు తెలిపారు. మూడు దశాబ్దాలుగా విరాహత్ అలీ వేలాది మంది జర్నలిస్టులకు అండగా నిలిచారని, పత్రికారంగం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తుచేశారు. జర్నలిస్టుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ఆయన పాత్ర విశేషమైనదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. "జర్నలిస్టు ఉద్యమాలతో పాటు అనేక ప్రజా ఉద్యమాల్లోనూ విరాహత్ అలీ చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఆయన నాయకత్వానికి రాష్ట్రవ్యాప్తంగా మీడియా పూర్తి మద్దతు ఉందని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు.

# ఎరుపు రంగు బట్టలు వేసుకోవద్దు

**అదిలాబాద్, అక్టోబరు 29, ( వెలుతురు)**

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో పులి సంచారంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ప్రజలు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని, ఉదయం 10 తర్వాతే బయటకు వెళ్లి, సాయంత్రం 5 లోపు ఇళ్లకు చేరాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి దాడి ఘటనలు భయపెడుతుండటంతో, రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికి జంకుతున్నారు. అధికారులు గస్తీ ముమ్మరం చేశారు. ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని పులి కనిపిస్తే.. అరవాలని సూచిస్తున్నారు.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని జిల్లాల ప్రజలకు అటవీ శాఖ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. వారు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని సూచించారు. అలానే ఉదయం 10 గంటల తర్వాతే బయటకు వెళ్లాలని.. సాయంత్రం 5 గంటల లోపు ఇళ్లకు చేరాలని సూచిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు రాత్రింబవళ్లు గస్తీ కాస్తున్నారు. మరి ఈ స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడానికి కారణం ఏంటంటే.. ఈ పరిసర ప్రాంతాల్లో పులి సంచరించడం. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని మెట్ ఇంధాని అటవీ ప్రాంతానికి మహారాష్ట్ర సరిహద్దు నుంచి పులులు రాకపోకలు సాగిస్తున్నాయి. 2020 నుంచి ఇలా పత్తి పంట చేతికొచ్చే సమయానికి.. అటవీ ప్రాంతానికి దగ్గర ఉన్న గ్రామాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది.పులి.. పశువుల మీదనే కాక.. పొలాల్లో పని చేసే కూలీల మీద కూడా దాడి చేసి చంపేస్తుంది ఈ ఏడాది ఆగస్టు 18న సిర్పూర్ (టి) రేంజి పరిధిలోకి ప్రవేశించిన పులి ఒకటి.. ఆవు మీద దాడి చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో పులి



తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఒక వారం రోజుల నుంచి ఇది మండలంలోని గెర్రెగూడ, రాస్పెల్లి, సార్సాల పరిసరాల్లో సంచరించిన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి.మూడు నెలల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన పులి.. వారం రోజుల నుంచి పెంచికల్పేట్, సిర్పూర్(టి), కాగజ్నగర్ అటవీ ప్రాంతంలోని పాతసార్సాల, గెర్రెగూడ, రాస్పెల్లి గ్రామ పరిసరాల్లో సంచరిస్తోంది. పత్తి పంట చేతికి వచ్చిన వేళ.. ఇలా పులి సంచరించడం.. రైతులను భయపెడుతోంది. గతంలో దాడి చేసిన ఘటనలు గుర్తు చేసుకుంటున్న రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికే భయపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాల్లో రేయింబవళు గస్తీ కాస్తున్నారు. అటవీశాఖ అధికారులు.. రైతులు, కూలీలకు పలు సూచనలు చేస్తున్నారు. జనాలు ఎవరూ ఒంటరిగా పొలాలకు వెళ్లరాదని సూచిస్తున్నారు. పొలం పనులకు, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఉదయం 10 గంటల తర్వాతే వెళ్లి, సాయంత్రం 5 గంటలలోపే ఇండ్లకు చేరుకోవాలని సూచిస్తున్నారు. అలానే ఎర్రని దుస్తులు ధరించడం వల్ల పులితో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది కనక.. అలంటి రంగు దుస్తులకు దూరంగా ఉండమని చెబుతున్నారు. అలానే పులి కనిపిస్తే.. వెనక్కి తిరిగి పరిగెత్తకూడదని.. పులికి మన వీపు కనిపిస్తే.. వెంబడించే ప్రమాదం ఉంది కనుక.. అలా చేయవద్దని.. పులి కనిపిస్తే పెద్దగా అరవాలని సూచించారు. ప్రమాదం ఉందని, పెద్దగా అరుపులు చేయాలని సూచిస్తున్నారు. వారం రోజులుగా తమ ప్రాంతంలో పులి సంచరిస్తోందని.. పత్తి తీసే సమయంలో ఇలా పులి సంచారం వల్ల కూలీలు పనులకు రావడానికి భయపడుతున్నారని రాస్పెల్లికి చెందిన రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది గ్రామాల పరిసరాల్లోనే గస్తీ కాస్తున్నట్టు తెలిపారు. ఒంటరిగా ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని అన్నారు.సుమారు 5 సంవత్సరాల క్రితం అనగా.. 2020 నవంబరు 11న చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మీద పులి దాడి చేసి హతమార్చింది. అలానే గత సంవత్సరం అనగా 2024 నవంబర్ 29న గన్నారం గ్రామానికి లక్ష్మి అనే మహిళ చేలో పత్తి తీస్తుండగా.. పులి ఆమె మీద దాడి చేసింది.

# రేవంత్ కు ఇంటిపోరు.. ఇంతింత కాదయా...

**హైదరాబాద్, అక్టోబరు 29, ( వెలుతురు)**

లంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే అంతర్గత కుమ్ములాటలు బయటపడుతున్నాయి. మంత్రులు, కీలక నేతలు బహిరంగంగా కామెంట్స్ చేసుకోవడం హైకమాండ్‌కు తలనొప్పిగా మారింది. తెలంగాణ కాంగ్రెస్‌లో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉందా? అన్న చర్చ ఇప్పుడు సాగుతోంది. ఇందుకు ఇటీవల జరిగిన వరుస సంఘటనలే కాంగ్రెస్ పార్టీ తీరును బయటపెడుతున్నాయి.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం కాంగ్రెస్‌లో సంచలనంగా మారింది. బీసీ మంత్రిగా కొండా సురేఖ, రెడ్డి సామాజిక వర్గం మంత్రిగా పొంగులేటి మధ్య వివాదంగా ఇది రూపుదిద్దుకుంది. తన శాఖలోని పనులకు టెండర్లను తమ వారిని కాదని, మంత్రి పొంగులేటి తన మనుషులకు ఎలా ఇప్పించుకుంటారని, ఈ జోక్యం తగదన్నది కొండా సురేఖ వాదనగా ఉంది. ఈ విషయంలో ఇరు మంత్రుల మధ్య తలెత్తిన వివాదం రాజుకుని పార్టీలో బీసీ, రెడ్డి వర్గాల మధ్య సంఘర్షణగా మారింది. బీసీ మంత్రి అయిన తనను కొందరు రెడ్డి మంత్రులు పదవి నుంచి తొలగించడానికి కుట్రలు పన్నుతున్నారని మీడియా చిట్ చాట్‌లో కొండా సురేఖ చెప్పడం సంచలనం సృష్టించింది. దీంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో హైకమాండ్ తలపట్టుకుంటోంది. ఇలా క్యాబినెట్ మంత్రుల మధ్య పోరు ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌ను పలుచన చేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు, టెండర్లలో మంత్రుల జోక్యం ఈ వివాదం వల్ల బహిర్గతమైంది (లేదా బహిర్గతం అవుతోంది).కొండా సురేఖ మాజీ ఓఎస్‌డీ సుమంత్‌ను జూబ్లీహిల్స్‌లోని కొండా సురేఖ ఇంటి వద్ద అరెస్టుకు పోలీసులు ప్రయత్నించడం, ఈ అరెస్టును కొండా సురేఖ కుమార్తె సుష్మిత అడ్డుకోవడం పెద్ద వివాదానికి దారి తీసింది. దక్కన్ సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని గన్‌తో సుమంత్ బెదిరించారన్నది పోలీసుల ఆరోపణ. దీనిపై మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారని, సీఎం ఆదేశాల మేరకు అధికారులు సుమంత్‌ను ఓఎస్‌డీ పదవి నుంచి తొలగించడం జరిగింది. అంతే కాకుండా పోలీసులు కొండా సురేఖ ఓఎస్‌డీ సుమంత్‌ను మంత్రి ఇంటి వద్దే అరెస్టు చేసేందుకు వెళ్లడం వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. ఈ సందర్భంగా కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. గన్ బెదిరింపు విషయంలో సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఉన్నారని, ఆయనకు సీఎం గన్ ఇచ్చి పంపారని సుష్మిత ఆరోపణలు చేశారు. అంతే కాకుండా సీఎం సోదరులు భూదందాలు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో హైకమాండ్ రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏకంగా సీఎంపై క్యాబినెట్ మంత్రి కూతురు ఇలాంటి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదం పరిష్కారం అయినప్పటికీ సుష్మిత చేసిన ఆరోపణలు ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఓ మచ్చగా మారాయి. క్యాబినెట్ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. తొలగిస్తే బీసీ మంత్రిని తొలగించారన్న



అపవాదు కాంగ్రెస్ సర్కార్‌పై పడి ఉండేది. ఇక ఏం చేయలేని పరిస్థితుల్లో కొండా సురేఖ క్షమాపణలతో ఈ వివాదం ముగిసింది. అయినా గన్ పెట్టిన కేసు వివాదం తేలలేదు. సీఎంపై ఆరోపణల్లో వాస్తవాలు ఎంత అన్న దానిపై క్లారిటీ లేదు. ఇవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రశ్నలుగా మిగిలిపోయాయి. ఇవి ఇప్పుడు ప్రతిపక్షాలకు అస్త్రాలుగా మారాయి.కొండా వివాదం బీసీల రంగు పూసుకుంటే, ఇక మంత్రులు పొన్నం ప్రభాకర్ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల మధ్య వాగ్వాదం మాదిగ సామాజిక వర్గం కినుక వహించేలా చేసింది. ఓ సమావేశంలో పొన్నం ప్రభాకర్ మంత్రి అడ్లూరిని అనుచితంగా సంబోధించారని ఆరోపణలు వచ్చాయి. దానికి సంబంధించిన వీడియో హల్ చల్ చేసింది. అయితే దీంతో పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలని, తను మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి అయ్యాను కాబట్టే అలా విలువ లేకుండా మాట్లాడుతున్నారని అడ్లూరి డిమాండ్ చేయడం జరిగింది. అయితే తాను తన సిబ్బందిని సంబోధించానే తప్ప, మంత్రి అడ్లూరిని కాదని పొన్నం వివరణ ఇచ్చారు. అయినా దీనికి మంత్రి అడ్లూరి, ఆయన మద్దతుదారులు, మాదిగ సామాజిక వర్గ సంఘాలు మాత్రం సంతృప్తి చెందలేదు. ఈ పరిస్థితుల్లో హైకమాండ్ జోక్యం చేసుకుంది. సీఎం రేవంత్ సూచనల మేరకు దీనిపై మంత్రి పొన్నం విచారం వ్యక్తం చేస్తూ మీడియా ప్రకటన విడుదల చేయడం జరిగింది. అయినప్పటికీ మంత్రి అడ్లూరి మాత్రం తనకు క్షమాపణ చెప్పకుండా విచారం వ్యక్తం చేయడం ఏంటని బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ పెద్దల సూచనల మేరకు ఇష్టం లేకున్నా అడ్లూరి ఈ వివాదాన్ని ముగించారు. అయితే ఈ ఉదంతం క్యాబినెట్‌లో మంత్రుల మధ్య సయోధ్య లేదన్న అంశాన్ని రూఢీపరుస్తోంది. సామాజిక వర్గాల వారీగా విడిపోయారా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు పార్టీకి నష్టం చేస్తాయన్న ఆందోళనలో హైకమాండ్ ఉంది.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి మధ్య అంతర్గతంగా విభేదాలు ఉన్నాయన్న వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మద్యం బాటిళ్లపై అంటించడానికి ఈ హెలోగ్రామ్ లేబుల్స్‌ను ఉపయోగిస్తారు. హై-సెక్యూరిటీ హెలోగ్రామ్ లేబుల్స్ వేయాల్సి ఉంటుంది. నకిలీ మద్యం, అక్రమ మద్యం రవాణా మరియు ఎక్సైజ్ పన్ను ఎగవేతలను అరికట్టడానికి ఈ లేబుల్స్‌లో బార్‌కోడ్, ఐటీ ట్రాకింగ్ సిస్టమ్ వంటి భద్రతా అంశాలు ఇందులో ఉంటాయి. దీనికి సంబంధించిన 500 కోట్ల విలువైన టెండర్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అల్లుడికి ఇప్పించాలని ప్రయత్నించారని, జూపల్లి తన కొడుకుకు ఆ టెండర్లు దక్కాలని ప్రయత్నించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ విషయంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి నలిగిపోయారని ఈ క్రమంలోనే ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారన్న వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే రిజ్వీ వీఆర్ఎస్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే తన శాఖలో తన ఆదేశాలు పాటించకుండా ప్రభుత్వానికి నష్టం చేసిన రిజ్విపై చర్య తీసుకోమని ప్రభుత్వానికి సిఫారసు చేసినా పట్టించుకోకుండా ఎలా వీఆర్ఎస్ ఇస్తారని మంత్రి జూపల్లి ప్రభుత్వాన్నే ప్రశ్నించడం విశేషం. ఈ వివాదం వల్ల ప్రభుత్వ పనుల్లో సీఎం, మంత్రులు, వారి కుటుంబ సభ్యుల జోక్యం వల్ల అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్న చర్చ సాగుతోంది. టెండర్లలో సీఎం– మంత్రుల జోక్యం అనే ఆరోపణలు ఇప్పుడు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నాయి. ఇది ప్రతిపక్షాలకు కాంగ్రెస్ సర్కార్‌పై దాడి చేసేందుకు పదునైన అస్త్రంగా మారింది. మరో వైపు మంత్రి జూపల్లి సైతం ఆయా శాఖల్లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెప్పించుకుంటున్నారని సచివాలయంలో చర్చ సాగుతోంది. ఈ పరిస్థితి కాంగ్రెస్ హై కమాండ్‌కు చిక్కులు తెచ్చిపెడుతోందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకుంటున్నాయి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన పార్టీలో నేతల మధ్య పూర్తి సమన్వయం లేదని, విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని పై ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. మంత్రుల మధ్య ఈ అంతర్గత పోరు, విమర్శలు, ఆరోపణలు ప్రతిపక్షాలకు ప్రధానాస్త్రాలుగా మారుతున్నాయి. వీటిపై తక్షణం చర్యలు తీసుకోకపోతే ఇది పార్టీకి తీవ్ర నష్టం చేస్తుందన్న ఆలోచనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉంది. తక్షణ నష్ట నివారణకు హైకమాండ్ ప్రయత్నిస్తోంది. గొడవలు సద్దుమణిగేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగమే సీఎం రేవంత్‌కు కొండా సురేఖ బహిరంగ క్షమాపణ, అడ్లూరి వివాదం విషయంలో మంత్రి పొన్నం వివరణ– విచారం వ్యక్తం చేయడం వంటివి జరిగాయి. అయితే మంత్రుల మధ్య వ్యక్తిగత ఆధిపత్య విభేదాలు ముదిరితే రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇబ్బందులు తప్పవని హైకమాండ్ గ్రహించిందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లోగా ఈ పరిస్థితిని తమ నియంత్రణలోకి తెచ్చుకునే ప్రయత్నాలు ప్రారంభించిందని, అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతల ఢిల్లీ పర్యటన అని కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితిని అదుపు చేయడం మాత్రం హైకమాండ్‌కు కత్తిమీద సాములాంటిదేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

# రజనీ రిటైర్మెంట్...



**చెన్నై, అక్టోబరు 29, (వెలుతురు)**

74 ఏళ్ళ వయస్సు లో కూడా స్టార్ హీరోలతో సరిసమానంగా బాక్స్ ఆఫీస్ రికార్డ్స్ ని పాన్ ఇండియా లెవెల్ లో బద్దలు కొడుతూ ముందుకు దూసుకెళ్తున్న ఏకైక సూపర్ స్టార్ రజినీకాంత్ మాత్రమే. ఇండియా లో ఎంతో మంది సూపర్ స్టార్స్ రావొచ్చు, వెళ్లొచ్చు, కానీ రజినీకాంత్ లాంటి సూపర్ స్టార్ ని భవిష్యత్తులో మరొకరిని చూడలేము. అలాంటి హిస్టరీ ని క్రియేట్ చేసిన రజినీకాంత్ ఫిల్మోగ్రఫీ కి త్వరలోనే ఎండ్ కార్డు పడబోతుందా అంటే అవుననే అంటున్నాయి కోలీవుడ్ వర్గాలు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, శాశ్వతంగా సినీ కెరీర్ నుండి తప్పుకొని, హిమాలయాల్లో శేష జీవితాన్ని గడపాలని రజినీకాంత్ నిర్ణయం తీసుకున్నట్టు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ఒక ప్రచారం జరుగుతుంది. ఈ ఏడాది రజినీకాంత్ నుండి 'కూలీ' అనే చిత్రం విడుదలైందిఈ సినిమాకు డివైడ్ టాక్ వచ్చినప్పటికీ కూడా 520 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం తర్వాత ఆయన 'జైలర్ 2' చేస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ చిత్రం కోసం ఇండియా మొత్తం ఎదురు చూస్తోంది. ఈ సినిమా పూర్తి అయ్యాక, కమల్ హాసన్ తో కలిసి ఆయన ఒక మల్టీస్టారర్ చిత్రం చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాడు. కథ సిద్ధమైంది,కానీ దర్శకుడు ఎవరు అనే విషయం లో నిన్న మొన్నటి వరకు చిన్నపాటి అయోమయ్యం ఉండేది. మొదట్లో ఈ చిత్రాన్ని లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తాడని అనుకున్నారు, కానీ ఆయన అందుకు అంగీకరించలేదు. ఆ తర్వాత డ్యూడ్ మూవీ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తాడనే ప్రచారం జరిగింది. దీనికి ప్రదీప్ స్పందిస్తూ తన ఫోకస్ మొత్తం ఇప్పుడు నటన పైనే ఉంది, దర్శకత్వం వహించే ఛాన్స్ లేదని తేల్చి చెప్పాడు.ఇప్పుడు రీసెంట్ గా ఈ కాంబినేషన్ ని తెరకెక్కించేందుకు 'జైలర్ 2' డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ముందుకు వచ్చినట్టు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న వార్త. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఈ సినిమా తర్వాతే రజినీకాంత్ తన కెరీర్ కి ముగింపు పలకబోతున్నాడని టాక్. రజినీకాంత్ సినీ కెరీర్ కమల్ హాసన్ తోనే మొదలైంది. అప్పట్లో వీళ్లిద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించాడు. కమల్ హాసన్ హీరో గా నటిస్తే, అందులో రజినీకాంత్ విలన్ గా నటించేవాడు. ఇప్పుడు అదే కమల్ హాసన్ తో కలిసి మల్టీస్టారర్ చిత్రం చేసి తన సినీ కెరీర్ కి టాటా చెప్పే ప్రయత్నం రజినీకాంత్ చేస్తున్నాడని టాక్. ఇదే కనుక నిజమైతే అభిమానుల గుండెలు బద్దలు అయిపోతాయి. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

# వందేభారత్ స్లీపర్ రెడీ...



**చెన్నై, అక్టోబరు 29, (వెలుతురు)**

భారతదేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభానికి సిద్ధమవుతోంది. ప్రయాణికుల సౌకర్యార్థం భారత రైల్వే ఈ స్లీపర్ ట్రైన్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దింది. దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు విలాసవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేలా విమానాల స్ఫూర్తితో కూడిన ఇంటీరియర్‌లు, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన భద్రతా వ్యవస్థలతో ప్రీమియం అనుభవాన్ని అందిచేలా క్యాబిన్‌ను డిజైన్ చేసింది. అయితే వందేభారత్ స్లీపర్ కోచ్‌లోని ఫస్ట్‌క్లాస్ క్యాబిన్‌కు సంబంధించిన నమూనా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నమూనా వీడియోలో ఫస్ట్-క్లాస్ స్లీపర్ క్యాబిన్‌లు, ఎర్గోనామిక్ సీటింగ్, ఆటోమేటిక్ డోర్లు, రీడింగ్ లైట్లు, వై-ఫై కనెక్టివిటీ, USB ఛార్జింగ్ పాయింట్లు, డిజిటల్ డిస్‌ప్లే ప్యానెల్‌లు, సెన్సార్ ఆధారిత లైటింగ్ ఉన్నాయి. ఇవి నెటిజన్లను ఎంతగానో అకర్షించాయి. ఇది చూడ్డానికి చాలా ప్రీమియంగా కనిపిస్తున్నాయి. చాలా మంది నెటిజన్లు ఈ డిజైన్‌ను ప్రశంసిస్తూ, భారతదేశ ఇంజనీరింగ్ పురోగతిపై గర్వం వ్యక్తం చేశారు. మరికొందరు మాత్రం ప్రజా రవాణాలో అలాంటి లగ్జరీని క్యాబిన్‌లను ఏర్పాటు చేస్తే.. జనాలు వాటిని నాశనం చేస్తారని చెప్పుకొచ్చారు. మరికొందరు ఈ ప్రీమియం సేవలను పొందే అర్హతను నిర్ణయించడానికి క్రెడిట్ స్కోర్ మాదిరిగానే "పౌర స్కోర్" వ్యవస్థను ప్రవేశపెట్టాలని కామెంట్ చేశారు. ఇదిలా ఉండగా భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ట్రైన్‌లో ప్రయాణించేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మరో వ్యక్తి కామెంట్ చేశారు. ఇక దేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ఢిల్లీ-పాట్నా మార్గంలో నడవనున్నట్టు తెలుస్తోంది. ఈ ట్రైన్ గంటకు 160 కి.మీ వేగంతో నడుస్తుంది. ఈ మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ ట్రైన్ 16-కోచ్‌ల కాన్ఫిగరేషన్‌ను కలిగి ఉంటుంది, ఇందులో పదకొండు AC 3-టైర్ కోచ్‌లు, నాలుగు AC 2-టైర్ కోచ్‌లు, ఒక AC ఫస్ట్ క్లాస్ కోచ్ ఉంటాయి, 823 స్లీపర్ బెర్త్‌లతో దాదాపు 1,128 మంది ప్రయాణికులకు వసతి కల్పిస్తుంది.

# కీలక దశకు ఉప ఎన్నిక పోరు

**హైదరాబాద్, అక్టోబరు 29, (వెలుతురు)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ విజయం సాధించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. ప్రతి డివిజన్‌కు మంత్రులు బాధ్యతలు కేటాయించారు. రహమత్‌నగర్ డివిజన్ బాధ్యతలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టనున్నారు. బోరబండ డివిజన్ సీతక్క, మల్లు రవి.. వెంగళరావునగర్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి.. సోమాజిగూడలో శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్.. షేక్‌పేట్‌లో కొండా సురేఖ, వివేక్.. ఎర్రగడ్డలో దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు.. యూసుఫ్‌గూడలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోరు కీలక దశకు చేరుకుంది. గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో వేగాన్ని గణనీయంగా పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల వ్యూహంలో భాగంగా, నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సీనియర్ మంత్రులకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. మంత్రులను ముఖ్య ప్రచారకులుగా నియమించి.. అన్ని ప్రాంతాలను ముమ్మరంగా కవర్ చేసేలా నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రచార బృందాలను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు అప్పగించిన డివిజన్ల వారీగా ప్రచార బాధ్యతలు ఇలా ఉన్నాయి. షేక్ పేట డివిజన్‌లో ప్రాంతంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , కొండా సురేఖ ప్రచార బాధ్యతలు స్వీకరించారు. యూసుఫ్ గూడ డివిజన్ ప్రాంతంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

# వివాదాల్లో మంత్రి జూపల్లి

**మహబూబ్ నగర్, అక్టోబరు 29, (వెలుతురు)**

ఇటీవల తరుచుగా వివాదాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు ఉంటున్నారు. ఆయనకు ఆయనే వివాదాలను కోరి తెచ్చుకుంటున్నారా? లేక ఎవరైనా మంత్రిని టార్గెట్ చేశారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎందుకు అంటే.. ఇటీవల కొన్ని పత్రికలు మంత్రి జూపల్లి కొన్ని ప్రభుత్వ శాఖలపై ఆర్టీఐ దరఖాస్తులు వేసినట్లుగా వార్తలు ప్రచురించాయి. ప్రధానంగా భూముల కేటాయింపులు, టెండర్లపైనే ఆరా తీసినట్టు అందులో రాసుకొచ్చారు. ఏ భూములు ఎవరికి.. ఏ కంపెనీ ఎంతకు కోట్ చేసిందని కూపీ లాగారని కథనాలు రాశాయి కొన్ని వార్తా పత్రికలు. సమాచారం ఇవ్వకపోతే అధికారులకు దమ్కీలు కూడా ఇచ్చారని రాశాయి. అంతే కాదు భవిష్యత్ ప్రణాళికలో భాగంగానే వివరాలు సేకరిస్తున్నారని.. ప్రచురించాయి. ఇది ప్రభుత్వంలో చర్చకు దారి తీసిందట. సచివాలయంలోనూ దీనిపై గుసగుసలాడుకుంటున్నారట.

ఆర్టీఐ అస్త్రాల ఆరోపణలపై రియాక్ట్ అయిన జూపల్లి:. అయితే ఆర్టీఐ అస్త్రాలు.. అనే ఆరోపణలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్ట్రాంగ్‌గా రియాక్ట్ కావాల్సి వచ్చింది. తనపై పని కట్టుకుని ఒక వర్గం మీడియా, సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తోందని జూపల్లి మండిపడ్డారు. వికృత రాజకీయాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఆర్టీఐ ద్వారా కొన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అడిగించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని జూపల్లి ఫైర్ అయ్యారు. తన పరువుకు భంగం కలిగించేలా, అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు




ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతున్నారన్నారు. ఆ వార్తను ప్రచురించిన సంస్థలు, సోషల్ మీడియా పోస్టుల వెనుక ఉన్న బాధ్యులైన వ్యక్తులపై పరువు నష్టం దావా దాఖలు చేస్తానంటు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి జూపల్లి.

టెండర్ల ప్రక్రియలో జూపల్లి, రిజ్వీకి మధ్య వార్ :. ఇలా వివాదాల నేపథ్యంలో మంత్రి జూపల్లిని టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖలో దాదాపు 100 కోట్ల విలువైన హై-సెక్యూరిటీ హోలోగ్రామ్ లేబుల్స్ టెండర్ల ప్రక్రియలో మంత్రి జూపల్లికి, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీకి మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. రిజ్వీ ఉద్దేశపూర్వకంగా టెండర్ల ప్రక్రియను ఆలస్యం చేశారని, దాని వల్ల పాత వెండర్‌కే ప్రయోజనం కలుగుతోందని జూపల్లి ఆరోపించారు. మంత్రి ఆదేశాలను పట్టించుకోలేదనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మంత్రి పాలనాపరమైన జోక్యం, అధికారిపై చర్య తీసుకోవాలని పట్టుబట్టడం తీవ్ర చర్చకు దారితీసి వివాదానికి కారణమైంది. రిజ్వీ VRS తీసుకున్న వివాదంలో, మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎస్‌కు లేఖ రాయడం, వీఆర్ఎస్‌ను అడ్డుకోవాలని ప్రయత్నించడం వంటి చర్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వేధిస్తోందని, మంత్రి అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేసింది. మంత్రి నేరుగా ఆర్టీఐకి దరఖాస్తు చేయ వచ్చా? జనరల్‌గా ఓ మంత్రి ప్రభుత్వంలోని ఇతర శాఖలపై లేదా సొంత శాఖపై ఆర్టీఐ దరఖాస్తులు వేయడం అనేది జరగదు. ఎందుకు జరగదు అంటే.. మంత్రులు ప్రభుత్వంలో అంతర్భాగం. వారికి తమ శాఖలకు లేదా ఇతర శాఖలకు సంబంధించిన సమాచారాన్ని పొందడానికి ప్రత్యేక ఛానల్ ఉంటుంది. నేరుగా శాఖ కార్యదర్శులను పిలిచి, ఫైళ్లను అడిగి, లేదంటే అధికారిక నోట్ ఫైలింగ్ ద్వారా సమాచారాన్ని పొందవచ్చు. ఓ మంత్రి కామన్ పబ్లిక్‌లాగా ఆర్టీఐని ఆశ్రయించారంటే.. అది ఇంపాజిబుల్ అనే చెప్పాలి. దీన్నిబట్టి.. చూస్తే.. మంత్రి జూపల్లి ప్రభుత్వానికి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే.. కీలకమైన శాఖలు నిర్వహిస్తున్నారు. మొన్నటి రిజ్వీ VRS వివాదాన్ని బీఆర్ఎస్ పొలిటికల్ గా వాడుకుంది. మంత్రులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. ఇలా మళ్లీ జూపల్లిని కార్నర్ చేయాలనే స్కెచ్ బీఆర్ఎసే వేసింది అంటున్నారు మంత్రి అనుచరులు. ఏదిఏమైనా మంత్రి జూపల్లి ఇలా.. వరుస వివాదాల్లో ఇరుక్కోవడం అటు పార్టీకి.. ఇటు ప్రభుత్వానికి కొంత ఇబ్బందిగా మారిందని మాత్రం చెప్పవచ్చు. దీనిపై జూపల్లి ఎంతవరకు వెళ్తారనేది తెలియాల్సి ఉంది

# కట్టు, బొట్టు మార్చిన కవిత.. జయలలిత స్ఫూర్తితో కొత్త ఇమేజ్..?

**హైదరాబాద్, అక్టోబరు 29, (వెలుతురు)**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె.. కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత.. రాజకీయంగా తన శైలిని మార్చుకున్నారు. ఆమె కట్టుబొట్టు, పబ్లిక్ అప్పియరెన్స్ జయలలితను పోలి ఉన్నాయనేచర్చ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా బలమైన మహిళా నాయకురాలిగా నిలదొక్కుకునేందుకు ఆమె ఈ వ్యూహాత్మక అడుగులు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. జాగృతి జనం బాట యాత్రలో పాల్గొంటూ.. మహిళా సాధికారత, బీసీ రాజ్యాధికారం అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుకు కొత్త కోణాన్ని ప్రతిబింబిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత .. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తన రాజకీయ పయనాన్ని కొత్త కోణంలో ప్రారంభించారు. ఆమె ప్రస్తుత కట్టు, బొట్టు శైలి.. ప్రజా సమక్షంలో ఆమె ఆహార్యం చూస్తుంటే.. తమిళనాడు రాజకీయ చరిత్రలో అమ్మగా గుర్తింపు పొందిన దివంగత ముఖ్యమంత్రి జయలలితను తలపిస్తుందన్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో నడుస్తోంది. ఈ మార్పు కేవలం సౌందర్యానికే పరిమితమా లేక జయలలిత తరహాలో బలమైన మహిళా నాయకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకునేందుకు వేసిన వ్యూహాత్మక అడుగా.. అన్నది ప్రస్తుతం రాజకీయ విశ్లేషకుల మధ్య ప్రధాన ప్రశ్నగా మారింది.రాజకీయాలలో దృష్టిపరమైన గుర్తింపు ఎంత ముఖ్యమో జయలలిత నిరూపించారు. ఆమె ప్రత్యేకమైన వస్త్రధారణ, బాడీ లాంగ్వేజ్.. ధైర్యంగా మాట్లాడే ధోరణి ఆమెను ఐకాన్‌గా మార్చాయి. తాజాగా 'జాగృతి జనం బాట యాత్ర'లో కవిత కట్టుబొట్టు, పబ్లిక్ ఇంటరాక్షన్ స్టైల్‌ను గమనించినవారు..



ఆమె జయలలిత ఆహార్యాన్ని రీక్రియేట్ చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ విజువల్ పాలిటిక్స్ ద్వారా ఆమె ప్రేక్షకుల మనసుల్లో బలమైన నాయకురాలిగా నిలిచిపోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మహిళా ఓటు బ్యాంకులో బలమైన సెంటిమెంట్‌ను క్రియేట్ చేయాలనే ఉద్దేశంతోనే కవిత ఈ నాయకత్వ శైలిని ఎంచుకున్నారని చర్చ జరుగుతోంది. ఇది మహిళా సాధికారతకు ప్రతీకగా.. సాఫ్ట్ లీడర్ ఇమేజ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.కవిత వేస్తున్న ప్రతి అడుగు.. జనం బాటలో నేరుగా ప్రజలను కలవడం, సాఫ్ట్ స్పీచ్‌తో పాటు విమర్శలు చేయడం.. ఇవన్నీ కూడా 'తాను తిరిగి వచ్చాను.. రాజకీయ ఆట ఇంకా ముగియలేదు' అనే స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఇమేజ్ గేమ్‌కే పరిమితం కాకుండా.. బలమైన సామాజిక అజెండాను ఎంచుకున్నారు. ఆమె ప్రధానంగా బీసీల అజెండాను భుజాన వేసుకుంటున్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారంపై ఉన్న బలమైన డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. తన తండ్రి కేసీఆర్‌తో రాజకీయ విభేదాలు వచ్చినా.. అవినీతి ఆరోపణలు ఎదురైనా, తెలంగాణ అస్తిత్వాన్ని , బీసీ వాదాన్ని ప్రచారం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు.కవిత గతంలో మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. ఇప్పుడు ఈ అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి.. బీసీ వాదంతో కలిపి సమపాలనలో ముందుకు తీసుకువెళితే.. మహిళా లోకాన్ని రాజకీయంగా చైతన్యం చేయగలుగుతారని భావిస్తున్నారు. ఏ ఇతర పార్టీలో చేరినా తగిన ప్రాధాన్యత లభించకపోవచ్చు.. అలాగే తండ్రిని విమర్శించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి.. సొంత పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా తను అనుకున్న రాజకీయ మార్గంలో వెళ్లడానికి.. రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఇది సరైన మార్గం అని కవిత విశ్వసిస్తున్నట్టు కనిపిస్తోంది.అయితే.. జయలలితకు ఉన్న మాస్ ఇమేజ్ రావాలంటే.. కేవలం కట్టుబొట్టు సరిపోదు, నేరుగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి.. ప్రజల కష్ట సుఖాలను పంచుకొని, వారికి కొత్త పరిష్కారాలను చూపించగలిగితేనే మాస్ లీడర్‌గా స్థిరపడగలుగుతారని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా.. ఆమె జయలలితను గుర్తు చేసే విధంగా అప్పియరెన్స్ ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# జూబ్లీహిల్స్ ఎలక్షన్స్.. సీన్.. మళ్లీ రిపీట్ అవుతుందా

**హైదరాబాద్, అక్టోబరు 29, (వెలుతురు)**

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ ఎస్, బీజేపి కోటి ఆశలు పెట్టుకున్నాయి. భవిష్యత్ వ్యూహాలకు ఈ ఫలితాలే ఊతం కాబోతున్నాయి. ఇక్కడ గెలుపు లెక్కలు రాబోయేదరోజుల్లో తెలంగాణలో ఆయా పార్టీల భవిష్యత్ ను డిసైడ్ చేయబోతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ పని తీరుకు కొలమానం కాబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు రేటింగ్ ఇవ్వబోతున్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఖైరతాబాద్ నుంచి విడిపోయిన ప్రత్యేక నియోజకవర్గంగా జూబ్లీహిల్స్ ఏర్పడింది. 2009లో అప్పటి ఎమ్మెల్యే పీజేఆర్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం, తండ్రికి ఉన్న అపారమైన పొలిటికల్ మైలేజ్, మాస్ ఫాలోయింగ్ తోడు సానుభూతి కలిసిరావడంతో విష్ణువర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 2014లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి పొత్తులో భాగంగా టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ 30.78శాతం ఓట్ షేర్‌తో అంటే 50,898 ఓట్లు సాధించారు.ఇదే ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన నవీన్ కుమార్ యాదవ్ 25.19 ఓట్ షేర్ తో 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఒక్కమాటలో చెప్పాలంటే మాగంటి గోపీనాథ్‌కు గట్టిపోటీ ఇచ్చారు నవీన్ కుమార్. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీపడుతున్నారు.2014 ఎన్నికల తరువాత టీడీపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు మాగంటి గోపీనాథ్. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తులో భాగంగా తిరిగి ఇదే నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ ఈ రెండు




పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీపడ్డారు. 44.3శాతం ఓట్ షేర్‌తో 68,979 ఓట్లు సాధించి ఎమ్మెల్యేగా రెండోసారి జూబ్లీహిల్స్ నుంచి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన విష్ణువర్ధన్ రెడ్డి 52,975 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితం కాగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీపడ్డ నవీన్ కుమార్ 18,817 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. ఇలా 2014 ఎన్నికల్లో ఎంఐఎం ,బీఆర్ ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేయడంతో ఓట్ షేర్ భారీగా పెరిగింది. 2023 ఎన్నికల్లో మూడోసారి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీచేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో నవీన్ కుమార్ కాంగ్రెస్ సీటు కోసిన విశ్వప్రయత్నాలు చేసినా, ఫలితం లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. ప్రధానంగా బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీగా సాగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచారు బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్. ఇలా గడచిన ఎన్నికల్లో బీఆర్ ఎస్ 43.94శాతం ఓట్ షేర్ సాధించి గెలుపొందితే, 35. 03శాతం ఓటింగ్ శాతం సాధించి రెండోస్థానంలో నిలిచింది. ఇలా 2009 నుండి 2023 ఎన్నికల వరకూ జూబ్లీహిల్స్ లో ఫలితాల సరళిని ఓ సారి పరిశీలిస్తే, ఎంఐఎంతో దోస్తీ కట్టిన, లేదా బలపరిచిన పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరుగుతోంది. ఇలా మాగంటి గోపీనాథ్ ఇక్కడ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో ఎఐఎం అభ్యర్థిగా నిలబడ్డ నవీన్ కుమార్ యాదవ్ సైతం దాదాపు గెలుపుకు చేరువలోకి వెళ్లిన పరిస్థితి. ఇలా ఎంఐఎం ప్రాబల్యం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తోంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణం తరువాత తాజాగా జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ కు ఎంఐఎం మద్దతు తెలుపుతోంది. బీఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగింది.బీజేపి సైతం సింగిల్ గా గెలుపు అదృష్టం పరీక్షించుకోబోతోంది.అండ దండిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపొందితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో హిస్టరీ మళ్లీ రిపీట్ అయినట్లే. అలా కాకుండా బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధించినా, లేక బీజేపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపొందినా, వీరిద్దరిలో ఎవరు గెలిచినా, ఇక్కడ ఎంఐఎం హవాకు బ్రేక్ పడినట్లేనంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇదిలా ఉంటే ప్రధాన పార్టీలు సైతం ఈ ఉపఎన్నికల్లో ఓటర్ల పల్స్ అందక అయోమయంలో ఉన్నాయట, పైకి మాదే విజయం అనే ధీమాతో ఉన్నా లోలోపల మాత్రం నరాలు తెగే టెన్షన్ వెంటాడుతోందట

## నర్సాపురం తీరం
# అతలాకుతలం

**నర్సాపురం అక్టోబరు 29, (వెలుతురు)**

తుఫాన్ నర్సాపురం తీర ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది తీరం దాటేటప్పుడు వేసిన గాలులకు బలమైన వృక్షాలు సై నేలకొరిగాయి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నర్సాపురం మండలం పెదమైన వాళ్ళంకు ఇళ్లలోకి నీరు చేరాయి చిన్నలంక వంతెన కోత గురైంది దీంతో సముద్రానికి వెళ్లే రోడ్డుకు మార్గం లేకుండా పోయింది నరసాపురం పట్టణం మండలం మొగల్తూరు ప్రాంతాల్లో చాలాచోట్ల ఇంకా అంధకారం నెలకొ%శీ%ది పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ఉదయం విద్యుత్తును పునరుద్ధరించారు. సముద్రం ఇంకా అల్ల కులాలంగానే ఉంది కెరటా లు ఎగిసిపడుతున్నాయి. పునరావస కేంద్రాల నుంచి చాలామంది ఉదయం వెళ్ళకు వెళ్లిపోయారు నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి రవికుమార్ ,కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ,స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ,టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు కేంద్రాలను పరిశీలన చేయడం జరిగింది.

## శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

### జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.







## బాహుబలి రిలీజ్‌పై రాజమౌళి ఇంటర్వ్యూ విడుదల

ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్‌తో పాటు సెకండ్ పార్ట్‌కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.




## పెద్ది బుచ్చిబాబుకు గురువు సలహాలు

### సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్‌పై సుక్కు దృష్టి





ఎంత పెద్ద సినిమా నిర్మించినా ప్రేక్షకులను అలరించాలన్నదే పట్టుదల. ఏ గురువు అయినా తన శిష్యుడు ఎదగాలనే చూస్తాడు. అలాంటి గురువుల్లో సుకుమార్ మొట్ట మొదట వరుసలో ఉంటాడు. ఇప్పటివరకు ఇండస్ట్రీలో సుకుమార్ శిష్యులే ఎక్కువమంది ఉన్నారు. సుకుమార్ సైతం వారంతా ఎదగాలని కోరుకుంటారు. ఇప్పుడు పెద్ది విషయంలో కూడా అదే చేస్తున్నాడు. డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పనిచేసిన బుచ్చి బాబు సానా ఉప్పెన సినిమాతో దర్శకునిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తో కలసి సుకుమార్ రైటింగ్స్ కూడా తెరకెక్కించింది. ఆ చిత్రం ఘనవిజయం సాధించింది. ప్రస్తుతం అదే బుచ్చిబాబు సానా డైరెక్షన్ లోనే రామ్ చరణ్ హీరోగా పెద్ది తెరకెక్కుతోంది. ఈ సినిమాతోనూ సుకుమార్ కు సంబంధం ఉంది. మైత్రీ మూవీమేకర్స్ తో కలసి పెద్ది చిత్రాన్ని సుకుమార్ పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ది కోసం సుక్కు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని సమాచారం. పెద్ది పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా సుకుమార్ దగ్గరుండి చూసుకుంటూ ఉండడం విశేషంగా మారింది. సుకుమార్ తన శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పెద్ది సినిమాకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకోవడం విశేషంగా మారింది. బుచ్చిబాబు తొలి సినిమా ఉప్పెన కు నిర్మాణ భాగస్వామిగానే ఉన్న సుకుమార్ ఈ సారి పెద్ది కి మేకింగ్ లోనూ చేయిపెట్టడానికి కారణం ఉంది. ఎందుకంటే ఈ సినిమాలో రామ్ చరణ్ హీరో... పైగా పెద్ది సినిమా వచ్చే యేడాది రామ్ చరణ్ బర్త్ డే కానుకగా మార్చి 27న రానుంది. చెర్రీ బర్త్ డేకు వస్తోన్న పెద్ది ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకోవాలనే ఉద్దేశంతోనే సుకుమార్ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకుంటున్నారని యూనిట్ మాట. పెద్ది సినిమాకు ఎ.ఆర్.రహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్' బ్యానర్ పై 'పెద్ది' చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తోన్న ఈ మూవీపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందువల్ల డైరెక్టర్ గా బుచ్చిబాబు సానాకు పెద్ది మంచి పేరు తీసుకు రావాలనే సుకుమార్ ఆశించి మరీ ఈ సినిమా మేకింగ్ లో ఇన్వాల్వ్ అయినట్టు సమాచారం..

## మెగా 158లో నేను భాగం కావడం లేదు

### నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకొచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మాస్ జాతరకు తిరుగులేదు

### నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా



తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.


## "ఫ్యామిలీ మెన్ 3" వచ్చేస్తుంది

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) అక్టోబర్ 29:** సినీ ప్రేక్షకులకు ఎంతగానో అలరించిన ఫ్యామిలీ మెన్ వెబ్ సిరీస్ మరో సీక్వెల్ రాబోతుంది. నవంబర్ 21 నుంచి దీన్ని స్ట్రీమింగ్ చేయనున్నట్లు అమెజాన్ ప్రైమ్ వీడియోను షేర్ చేసింది. రాజ్ అండ్ డీకే రూపొందించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్లో మనోజ్ బాజ్ పాయ్ కీలక పాత్రల్లో కనిపిస్తారు. కాగా ఫ్యామిలీ మెన్ సీజన్ 2 లో సమంత నటించిన విషయం తెలిసిందే.




## ఆంధ్రా కింగ్ తాలూకా..అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందుకుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు.ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు. సో... ఈ సినిమా నవంబర్ 27నే జనం ముందుకు వస్తోందని టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాతలు ఇంతవరకూ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని మహేశ్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్ గా నటించింది. ఆంధ్ర కింగ్ గా ఉపేంద్ర నటించారు. ఈ సినిమా నుండి ఇప్పటికే రెండు సింగిల్స్ రాగా మూడోది అక్టోబర్ 31న రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే... రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' అక్టోబర్ 31న విడుదల కావాల్సింది. కానీ 'బాహుబలి – ది ఎపిక్' కోసం ఈ సినిమాను ఒక రోజు వెనక్కి తీసుకెళ్ళారు. నవంబర్ 1 నుండి అన్ని థియేటర్లలో నాలుగు ఆటల చొప్పున ప్రదర్శించబోతున్నారు. అక్టోబర్ 31న మాత్రం సాయంత్రం ప్రీమియర్ షోస్ వేస్తారని చెబుతున్నారు.



# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

- కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
- టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
- దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి



**బెంగళూరు, అక్టోబర్29( వెలుతురు):**

సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీసూర్య డీకేను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా..? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు.

ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.


## బీహార్ లో చావో రేవో...

**పాట్నా, అక్టోబర్29( వెలుతురు):**

బీహార్ లో ఏ పార్టీ గెలుస్తుంది? ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తుందా? లేకుంటే మహాఘూట్ బంధన్ విజయాన్ని కైవసం చేసుకుంటుందా? ఎన్డీఏ గెలిస్తే ఏమవుతుంది? ఓడిపోతే ఏం జరగనుంది? బీహార్ ఎన్నికలు ఏపీ పై ఎలాంటి ప్రభావం చూపుతాయి? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు ఎన్డీఏ తరపున బీహార్లో ప్రచారానికి వెళ్తానని చెప్పారు. ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో కేంద్ర పెద్దల పిలుపుమేరకు ఆయన బీహార్ ప్రచారానికి వెళ్ళనున్నారు. ఢిల్లీలో చంద్రబాబు ప్రచారం చేశారు. అక్కడ బిజెపి విజయం సాధించింది. అందుకే చంద్రబాబును బిజెపి పెద్దలు ప్రచారానికి పిలిచినట్లు తెలుస్తోంది. మరోవైపు బీహార్ సీఎం నితీష్ కుమార్ తో సైతం చంద్రబాబుకు మంచి సంబంధాలు ఉన్నాయి. బీహార్లో నువ్వా నేనా అన్నట్టు పరిస్థితి ఉంది. ఎన్డీఏ వర్సెస్ మహా ఘూట్ బంధన్ గట్టిగానే తలపడుతున్నాయి. ప్రస్తుతానికి చూస్తే మహా ఘూట్ బంధన్ దూకుడు మీద ఉంది. ఆ కూటమిలో కీలక భాగస్వామిగా ఆర్జెడి ఉంది. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ బీహార్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. గత 15 రోజులుగా బీహార్లో విస్తృత ప్రచారం చేశారు. మరోవైపు ఆర్ జెడి నేత తేజస్వి యాదవ్ యువతను తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మహాఘూట్ బంధన్ గట్టిగానే పోరాటం చేస్తోంది. మరోవైపు నితీష్ కుమార్ గత రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన విషయంలో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తే మాత్రం ఎన్డీఏకు ఇబ్బందికరమే.ఒకవేళ ఇక్కడ మహా ఘూట్ బంధన్ విజయం సాధిస్తే కాంగ్రెస్ పార్టీకిజవసత్వాలు వస్తాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకునే అవకాశం ఉంది. ఆ ప్రభావం ఏపీ పై కూడా ఉండనుంది. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరం. ఇప్పటికే ఆ పార్టీకి చాలా మంది నేతలు గుడ్ బై చెప్పారు. మరికొందరు కూటమి పార్టీల్లో అవకాశం లేక ఉండిపోయారు. అటువంటి వారంతా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరం. అంతిమంగా అది టిడిపి కూటమికి మేలు చేస్తుంది.మరోవైపు బీహార్లో ఎన్డీఏ కూటమి ఓడిపోతే మాత్రం తెలుగుదేశం వైఖరిలో మార్పు ఖాయం. ఎందుకంటే 2026లో మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అప్పుడు కూడా బిజెపికి, వాటి మిత్రపక్షాలకు ప్రతికూల ఫలితాలు వస్తే చంద్రబాబు యూ టర్న్ తీసుకునే అవకాశం ఉంది. అయితే అప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిజెపి ఆప్షన్ గా మారుతుంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు దూరంగా ఉంటూ వస్తోంది వైయస్సార్ కాంగ్రెస్. అదే సమయంలో బిజెపి పట్ల సానుకూలంగా ఉంది. అయితే ఈ పరిణామాలన్నీ బీహార్ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## భద్రాచలం వద్ద కొనసాగుతున్న వాయుగుండం

- పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు
- చేపలవేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక



**అమరావతి , అక్టోబర్29( వెలుతురు):**

మొంథా తీవ్ర తుపాను కాకినాడకు దక్షిణంగా నరసాపూర్‌కు సమీపంలో తీరం దాటిందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్యదిశగా పయనిస్తూ క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను ఆనుకొని భద్రాచలం సమీపంలో కొనసాగు తుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. భారీ వర్షాలు పడుతాయని ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కోస్తా జిల్లాల్లో గంటకు 60 నుంచి 70 గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## ఎయిత్ క్లాస్ అమ్మాయికి వర్జినిటీ టెస్ట్

- మదరసాలో ఆరచాకం



**లక్నో, అక్టోబర్29( వెలుతురు):**

మన దేశంలో ఫెమినిస్టులు చాలా ఎక్కువ. మహిళల హక్కులకు భంగం కిలిగినా, దాడులు జరిగినా, హక్కులకు భంగం కలిగినా రోడ్లపైకి వస్తారు. అయితే ఈ విషయంలోనూ వివక్ష చూపడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. పెమినిస్టులకు కులం, మతం ఉండకూడదు. కానీ, ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఓ మదరసాలో చోటుచేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. విద్య హక్కుల చట్టం, బాలల రక్షణ చట్టాలు ఉన్నప్పటికీ, ఒక 13 ఏళ్ల బాలికపై విధించబడిన అవమానకర నిబంధన సామాజిక చైతన్యానికి తలతిప్పే సంఘటనగా నిలిచింది. కానీ ఫెమినిస్టులు కనీసం నోరు మెదపడం లేదు.మదరసాలో ఓ బాలిక 8వ తరగతి చదువుతోంది. వేసవి సెలవుల్లో ఆమె తన కుటుంబంతో కలిసి పర్యనకు వెళ్లింది. తర్వాత తండ్రి పాఠశాలకు తీసుకెళ్లాడు. 8వ తరగతి పీజు చెల్లించాడు. కానీ మదరసా నిర్వాహకులు బాలికను తిరిగి పాఠశాలకు చేర్చుకునే ముందు 'వర్జినిటీ టెస్ట్ సర్టిఫికేట్' సమర్పించాలని సూచించడం తీవ్ర దుమారానికి దారితీసింది. గ్రామీణ కుటుంబానికి చెందిన ఆ బాలిక తండ్రి చెల్లించాల్సిన ఫీజులు కూడా పూర్తిగా చెల్లించాడు. కానీ అడ్మిషన్ ఇన్‌చార్జ్ షాజహాన్ ఆ సర్టిఫికేట్ లేకుండా చేర్చుకోవడాన్ని నిరాకరించాడు. తండ్రి బతిమిలాడినా యాజమాన్యం మార్పు లేకుండా మొండి వైఖరిని ప్రదర్శించింది. చివరికి టీసీ కోసం రూ.500 వసూలు చేసి కూడా ఇవ్వకపోవడంతో విద్య మధ్యలో నిలిచిపోయింది. విసిగిపోయిన తండ్రి తన బాధను సోషల్ మీడియాలో పంచుకోగా, విషయం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లింది.ప్రభుత్వం వెంటనే స్పందించి షాజహాన్‌ను అరెస్ట్ చేసింది. యాజమాన్యంపై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. మహారాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్‌పర్సన్ దేశవ్యాప్తంగా మదరసాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయో తెలుసుకోవడానికి విచారణ కమిటీని నియమించారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కూడా రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ప్రారంభించింది.దేశంలో ప్రతి చిన్న సంఘటనపైనా స్వరం వినిపించే ఫెమినిస్టు వర్గం ఈ ఘటనపై అసాధారణ నిశ్శబ్దాన్ని ప్రదర్శించింది. మహిళల హక్కులు, భద్రతలపై సాధారణంగా గళం విప్పే సంఘాలు ఈ ఘటనపై ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం జనాభిప్రాయాన్ని కలవరపెట్టింది. ఫెమినిజం అనేది కేవలం రాజకీయ, సమాజంలో కొందరిని విమర్శించడానికేనా? లేక నిర్దోష బాలికల హక్కుల రక్షణకూ సమానంగా వర్తించదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొరాదాబాద్ ఘటన మన సమాజానికి ఒక కఠిన పరీక్ష. బాధితురాలు ఒక చిన్నారి అయినప్పటికీ, పెద్దస్థాయి ప్రతిస్పందన లేకపోవడం మన న్యాయవ్యవస్థ, మానవతా బలం పట్ల ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫెమినిస్టు ఉద్యమాలు భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలపై తమ దృష్టి సారిస్తేనే స్త్రీ స్వాతంత్ర్యానికి నిజమైన విలువ లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## యారాడలో విరిగిపడిన కొండ చరియలు

**గాజువాక అక్టోబర్29( వెలుతురు):**

మొంథా తుఫాను కారణంగా యారాడలో కొండ చరియాలు విరిగి పడ్డాయి. ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.మంగళవారం నుండి వర్షం కురస్తుండడంతో ప్రమాదం జరిగింది. యారాడ నుండి సింధియా వస్తున్న వాహనాలు కొద్దీ సేపు నిలిచి పోయాయి.

## పలు చోట్ల తుపాను బీభత్సం

**విజయవాడ అక్టోబర్29( వెలుతురు):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుపాను బీభత్సం సృష్టిస్తోంది. కొన్ని గంటల్లో తీవ్ర వాయుగుండం గా మారి తుపాన్ బలహీనపడ నుంది.శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖ, విజయనగరం అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఉదేరు నదికి వరద నీరు పెరిగింది.వరద నీరు తాకిడి కారణంగా ఉదేరు నదికి గండి పడి పంట పొలాల్లోకి వరద నీరు వస్తోంది. దింతో చాకిపల్లి రైతులు ఆందోళన చెందుతున్నారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com